తెలంగాణకు హరితహారం

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 31-7-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 310 పేజీలు: 4 వెల: రూ.1/-

సగం జనాభాకు ఆర్థిక ముప్పు

కరోనాతో కుదేలైన జాబితాలో భారత్
ఐఎఫ్ఎఫ్ అంచనాలపై స్పందిస్తేనే మేలు

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): కరోనాతో భారత్ లాంటి దేశాల్లో 50శాతం మంది జనాభా దారద్రంలోకి దిగజరుతారని అంచనా. వారిని ఆదుకునేందుకు ప్రస్తుత ఉద్దీపనలు పనిచేయవని వివిద సంస్థలు అంచనా వేస్తున్నాయి. గత అయిదారేళ్లుగా ప్రపంచంలో ఎక్కడ చూసినా ప్రపంచీకరణపై పునరాలోచన ప్రారంభమైంది. ఇన్నాళ్లు ఆ విధానంతో లాభపడిన అమెరికాయే డోనాల్డ్ ట్రంప్ ఏలుబడిలో స్వరం మార్చి ఆత్మరక్షణ విధానాలు అమలు చేయడం మొదలు పెట్టింది. కానీ ఇప్పుడంతా మారింది. కరోనా పెను విపత్తు నుంచి బయట పడాలంటే ప్రపంచ దేశాలన్నిటి మధ్యా పరస్పర సహకారం ఎంతో అవసరం. అమెరికా కూడా ఇందుకు మినహాయింపు కాదు. కరోనా వల్ల కుదేలైన దేశాల జాబితాలో అది అగ్రభాగాన వుంటుందని ఆర్థిక నిపుణుల అంచనా. కరోనా మహమ్మారి సమయంలో కూడా భారత్ ఏప్రిల్-జూలై మధ్య 2,000 కోట్ల డాలర్ల ఎఫ్డీఐలను ఆకర్షించగలిగిందని, అమెరికా నుంచి ఇప్పటికే మరో 4,000 డాలర్ల మేర పెట్టుబడులకు వాగ్దానా లొచ్చాయని మోదీ చెబుతున్నారు. ఇవన్నీ ఫలప్రదమైతే ఉపాధి అవకాశాలు మెరుగుపడి ప్రజల్లో కొనుగోలు శక్తి పుంజుకునే అవకాశం వుంటుంది. అయితే కరోనా మహమ్మారికి ముందు నుంచే మన దేశంలో ఆర్థిక మందగమనం ఛాయలు కనబడటం మొదలైంది. ఇప్పటికే అక్కడ లక్షలాది ఉద్యోగాలు పోయాయి. వైరస్‌ను నియంత్రించే వరకూ ఎలాగోలా నెట్టుకురావడం కోసమని 2 లక్షల కోట్ల డాలర్ల ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించి అమలు చేస్తున్నా దాని వల్ల ఆశించిన ఫలితాలు రాలేదు. లాక్‌డౌన్‌లు సడలించాక అనేక రాష్ట్రాల్లో, నగరాల్లో కరోనా మళ్లీ ఉగ్రరూపం దాల్చడం మొదలు పెట్టింది. వివిధ రాష్ట్రాలు స్థానిక సంస్థలు ఆర్థిక సాయం కోసం అర్రులు చాస్తున్నాయి. మన ఆర్థిక వ్యవస్థ కూడా తీవ్ర ఒత్తిళ్లలో పడింది. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు దాదాపుగా స్తంభించిపోయాయి. మున్ముందు నెలల్లో పరిస్థితి మరింత దారుణంగా వుండొచ్చు. లాక్‌డౌన్‌లు తొలగించిన చోట డిమాండు పెరిగిన సూచనలు కనబడుతున్నాయని సంబరపడుతున్నవారున్నారు. కేంద్రం ప్రకటించిన ఉద్దీపన ప్యాకేజీ ఫలించిందనడానికి దాన్ని ఉదాహరణగా చూపుతున్న వారున్నారు. రానున్న రోజుల్లో కూడా ఇది నిలకడగా కొనసాగిన ప్పుడే మనం ఎంతో కొంత ఆశ పెట్టుకోవచ్చు. ఈఎంఐల చెల్లింపుపై బ్యాంకులు విధించిన ఆర్నెల్ల కాల పరిమితి వచ్చే నెలతో ముగుస్తుంది. ఆ తర్వాత ఎవరెం తవరకూ చెల్లించగలరన్నది అనుమానమే. ఆ రుణాల్లో ఎంత భాగం వెనక్కొస్తాయన్నది ప్రశ్నార్థకం. ఆ మేరకు బ్యాంకుల ఎన్‌పీఏలు పెరుగుతాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ కేవలం 1.9 శాతానికే పరిమితమవుతుందని ఐఎంఎఫ్ తెలిపింది. అదే వాస్తవమైతే 1979 తర్వాత మన దేశ ఆర్థిక వ్యవస్థ ఈ స్థాయిలో దిగజారడం ఇదే తొలి సారవుతుంది. ఆర్థిక వ్యవస్థ మందగమనంలో పడితే దాని దుష్పరిణామాలు అసాధారణ స్థాయిలో వుంటాయి. ఒక అంచనా ప్రకారం దేశంలో సగం జనాభా పేదరికంలో కూరుకుపోవచ్చు. ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాక మన ఆర్థిక వ్యవస్థ సాధించినదంతా ఆవిరైపోవచ్చు. పరిస్థితి ఇంత ప్రమాదకరంగా వున్నది గనుకే ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని అమెరికాలోని మదుపుదార్లకు పిలుపునిచ్చారు. భారత్‌లో పెట్టుబడు లకు ఇదే మంచి సమయమని కూడా ఆయన సూచించారు. దీన్ని అతిశయోక్తిగా భావించనవసరం లేదు. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలతోపాటు మన ఆర్థిక వ్యవస్థ కూడా ఒడిదుడుకుల్లో పడొచ్చునని కీడు శంకించిన ఐఎంఎఫ్ సంస్థే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటని తెలిపింది. కనుక సమర్థవంతంగా వ్యవహరిస్తే, సకాలంలో సానుకూల చర్యలు తీసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థ పట్టాలెక్కడం కష్టం కాదని అనుకోవచ్చు. ఈయూ ఆవిర్భవించాక ఈ స్థాయి పెను సంక్షోభాన్ని ఎదుర్కొనడం ఆ సంస్థకు ఇదే ప్రథమం. ఆ మహమ్మారి సాగించిన విధ్వంసాన్ని చూసి నీరుగారిపోవడం కాక, దాన్నొక సవాలుగా తీసుకుని పునర్నిర్మాణానికి సిద్ధపడటం ఇప్పటి అవసరం. అలాంటి పునర్నిర్మాణం కోసమే ప్రధాని కూడా అమెరికా మదుపుదార్లకు పిలుపునిచ్చారు. మన దేశం ఇప్పటికే 'ఆత్మ నిర్భర్ భారత్' పేరిట 20 లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రకటించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా వస్తే మన ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోవడానికి అవకాశం వుంటుందన్నది కేంద్రం అంచనా.

ఆయిల్‌పామ్ ప్రోత్సాహానికి సన్నద్ధం

పలు జిల్లాల్లో అనుకూలతలపై పరిశీలన
అంచనాలు సిద్ధం చేసిన ఉద్యానశాఖ

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): ఖమ్మం జిల్లాలో లాభాలు పండిస్తున్న ఆయిల్‌పామ్ పంటలను ఇతర ప్రాంతాల్లో పండించేందుకు ఉద్యానశాఖ ప్రయత్నాలు చేస్తోంది. అక్కడి రైతులకు ఆదయం గిట్టుబాటవుతోంది. దీంతో వంటనూనెల దిగుబడి కూడా వస్తోంది. దీంతో రైతుల ఆదాయం పెంచడంతో పాటు నూనె అవసరాలను తీర్చేందుకు ఆయిల్‌పాం తోటల సాగును విస్తరించాలని ఉద్యానశాఖ భావిస్తున్నది. ప్రస్తుతం ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం జిలాల్లో పెద్ద ఎత్తున ఆయిల్‌పాం సాగులో ఉంది. ఇందుకోసం ఆయిల్‌పాం సాగుచేసే రైతులను ప్రోత్సహించాలని నిర్ణయించింది. తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం పొందడానికి ఆయిల్‌పాం సాగులో మంచి అవకాశాలున్నట్టు ఉద్యానశాఖ గుర్తించింది. రాష్ట్రంలో ఆయిల్‌పాం సాగుకు ఉన్న అవకాశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదిక ప్రకారం 170 మండలాల్లో ఆయిల్‌పాం సాగు చేపట్టే అవకాశాలున్నాయి. దాదాపు 3.75 లక్షల ఎకరాల్లో సాగుచేయడానికి అనుకూలమైన భూములున్నట్టు ఉద్యానశాఖ భావిస్తున్నది. ఆయిల్‌పాంను ప్రోత్సహించేందుకు కేంద్రం మొక్కల కొనుగోలు వ్యయంలో 85 శాతం రాయితీగా అందిస్తున్నది. ప్రస్తుత ధరలతో లెక్కిస్తే ఏటా దాదాపు రూ.250 కోట్లకు పైగా ఆదాయం పొందవచ్చని ఉద్యానశాఖ సంచాలకుడు ఎల్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఆయిల్‌పాం సాగు విస్తీర్ణంలో రాష్ట్రం దేశంలోనే 6వ స్థానంలో, పండ్ల గెలల దిగుబడిలో 2వ స్థానంలో ఉన్నది. ఏటా 4.40 లక్షల టన్నుల నూనెలు రాష్ట్రానికి అవసరం కాగా.. లక్ష 12 వేల టన్నులే అందుబాటులో ఉన్నాయి. వంటనూనెల వినియోగంలో 40 శాతం వరకూ పామాయిల్ ఉన్నది. 2025 నాటికి 10.56 లక్షల టన్నుల వంటనూనెలు అవసరమని అధికారులు గుర్తించారు. పంట సాగుకు వాతావరణం అనుకూలంగా ఉన్న 170 మండలాల్లోని 3.75 లక్షల ఎకరాల్లో సాగు ప్రారంభిస్తే రానున్న ఎనిమిదేండ్లలో అదనంగా 5.4 లక్షల టన్నుల ఆయిల్‌పాం ఉత్పత్తి చేసేందుకు అవకాశమున్నది.

గిఫ్ట్ ఏ స్మైల్ కింద ..కెటీఆర్ అంబులెన్సులు

జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఈటెల

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): కేటీఆర్ బర్త్ డే.. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. మంత్రి కేటీఆర్ పిలుపునకు స్పందించి పార్టీ నేతలు దాదాపు వంద అంబులెన్సులను ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషించదగ్గ విషయం. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ఎందరో పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నదని పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. కేటీఆర్ తన జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపిన ఆరు కొవిడ్ రెస్పాన్స్ అంబులెన్సులను గురువారం ఉదయం ప్రారంభించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్, మంత్రి కేటీఆర్ ఈ అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. ప్రగతి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు కేటీఆర్ సతీమణి శైలిమ, కూతురు అలేఖ్య పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రి కేటీఆర్ స్ఫూర్తితో పలువురు అంబులెన్సులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. త్వరలోనే వాటన్నింటినీ కూడా ప్రారంభిస్తామని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా కేటీఆర్ కి తెలిపారు. ప్రస్తుతం ఉన్న కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఇవి కొవిడ్ రెస్పాన్స్ వాహనాలుగా పనిచేస్తాయి

ప్రగతి భవన్‌లో కోవిడ్ రెస్పాన్స్‌బుల్ అంబులెన్సులను ప్రారంభించిన వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటెల రాజేందర్. చిత్రంలో కెటిఆర్ తదితరులు ఉన్నారు.

అయోధ్యలో కరోనా కలకలం

ఓ పూజారికి..16మంది పోలీసులకు పాజిటివ్

అయోధ్య,జూలై30(ఆర్ఎన్): అయోధ్యలో రామాలయ నిర్మాణం కోసం ఆగస్టు 5వ తేదీన భూమిపూజ జరగనున్న సమయంలో కరోనా కలకలం రేపుతోంది. అయితే ఈ కార్యక్రమం కోసం విధులు నిర్వర్తించే పోలీసులు, పూజారులకు కరోనా వైరస్ పరీక్షలు చేయించారు. దాంట్లో ఓ పూజారితో పాటు భద్రత కల్పించే 16 మంది పోలీసులకు కరోనా పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. ప్రధాని నరేంద్ర మోదీ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మోదీతో పాటు 50 మంది వీఐపీలు ఈ ఈవెంట్‌కు హాజరుకానున్నారు. కరోనా ఆంక్షల మధ్య శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అయోధ్యా నగరంలో భారీ సీసీటీవీలను ఏర్పాటు చేస్తున్నారు. భూమిపూజ కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్య భూమి పూజ కార్యక్రమాన్ని నలుగురు పూజాలు నిర్వహించనున్నారు. దాంట్లో పూజారి ప్రదీప్ దాస్ ఒకరు. ఆయనకు కరోనా పాజిటివ్ వచ్చింది. ఆచార్య సత్యేంద్ర దాస్ శిష్యుడే ప్రదీప్ దాస్. ప్రస్తుతం సత్యేంద్ర దాస్ హోం క్వారెంటైన్‌లో ఉన్నారు. కాంటాక్ట్ ట్రేసింగ్ జరుగుతున్నది.

బుధవారం దాస్‌ను ఇంటర్వ్యూ చేసిన కొందరు మీడియా వ్యక్తులు కూడా ఆందోళన చెందుతున్నారు. యూపీ ఆరోగ్యశాఖ నివేదిక ప్రకారం.. అయోధ్యలో బుధవారం 66 మందికి కరోనా పాజిటివ్ వచ్చింది. ఆ నగరంలో నుంచి ఇప్పటి వరకు 605 మంది హాస్పిటళ్ల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. 375 యాక్టివ్ కేసులు ఉన్నాయి. అయోధ్య జిల్లాలో ఇప్పటి వరకు 13 మంది కరోనాతో మరణించారు.

రామమందిర నిర్మాణ ఉద్యమంలో పుట్టిన నేత మోదీ

విశ్వహిందూ పరిషత్ ప్రారంభించిన రామమందిర నిర్మాణ ఉద్యమం నుంచి పుట్టిన నేత ప్రధాని మోదీ అని రామజన్మభూమి తీర్థ క్షేత్ర జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ అన్నారు. గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని మాజీ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ సందర్శించినట్లుగా అయోధ్యలోని రామమందిర భూమి పూజ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆయన అన్నారు. ఆగస్టు 5 న జరిగే భూమి పూజ కార్యక్రమానికి హాజరయ్యే అతిథుల గురించి ఆయన మాట్లాడుతూ... భూమి పూజ కార్యక్రమానికి హాజరయ్యే అతిథుల సంఖ్య రోజురోజు తగ్గుతూ పోతుందన్నారు. కాగా ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఆగస్టు 5న బానిసత్వ చిహ్నాన్ని తొలగించి అయోధ్యలో ఒక గొప్ప రామాలయాన్ని నిర్మిస్తామని రాయ్ అన్నారు. రామ జన్మభూమికి సంబంధించిన చరిత్ర, వాస్తవాలను నవోదు చేసిన టైమ్ క్యాప్సూల్‌ను అయోధ్యలోని రామాలయం క్రింద ప్రదర్శనగా ఉంచనున్నట్లు తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా గుజరాత్‌కు చెందిన ఆరుగురు సాధువులను ఆహ్వానించినట్లు చెప్పారు.

గబ్బిలాల్లో స్థిరంగా కరోనా వైరస్

అయితే వ్యాప్తికి కారణాలపై అన్వేషణ
పెన్సిల్వేనియా పరిశోధకుల వెల్లడి

వాషింగ్టన్,జూలై30(ఆర్ఎన్ఎ): గబ్బిలాల్లో ఎన్నో దశాబ్దాలుగా గుర్తించకుండా కరోనా వైరస్ ఉంటున్నదని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. హార్స్ షూ గబ్బిలాలు సార్స్ కోవ్-2 వైరస్‌లకు మూలమని పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఇన్ఫెక్షియస్ డిసీజ్ డైనమిక్స్‌కు చెందిన మాసిజ్ బోని నేతృత్వంలోని పరిశోధకులు తేల్చారు. ఈ అధ్యయనం నేచర్ మైక్రోబయాలజీ జర్నల్‌లో ప్రచురితమైంది. కొన్ని దశాబ్దాల నుంచి గబ్బిలాల్లో ఈ వైరస్‌లు ఉంటున్నాయని వారు తేల్చారు. 'వైరస్ వంశాన్ని గుర్తించడం వల్ల, వాటి నుంచి మనుషులకు సోకకుండా జాగ్రత్త పడొచ్చని' శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే అక్కడి నుంచే ప్రపంచానికి వ్యాప్తి చెందిందన్న అమెరికా వాదనకు బలం చేకూరింది. దీంతో శాస్త్రవేత్తలు వైరస్ మూలాన్ని గుర్తించే పనిలో పడ్డారు. అసలు ఈ కరోనా ఎక్కడ నుంచి వచ్చింది? ఎలా వచ్చింది? మూలాలు ఏంటని చాలా మంది శాస్త్రవేత్తలు మల్లగుల్లాలు పడుతున్నారు. గబ్బిలాలపై విస్తృతంగా పరిశోధనలు చేస్తున్నారు. మరోవైపు కరోనా వైరస్ వ్యాప్తికి చైనానే కారణమని యూఎన్ ప్రభుత్వ అధికారులు ఆరోపించడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఈ నెలలో దీనిని అధ్యయనం చేసేందుకు నిపుణులను చైనాకు పంపింది. ఈ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఎంతోమంది పరిశోధకులు కూడా పలు కోణాల్లో అధ్యయనం చేస్తున్నారు. (గబ్బిలాన్ని కరోనా ఏం చేయలేదా?)అయితే, ఇంతకుముందు భావించినట్లు గబ్బిలాలనుంచి పాంగోలిన్ల(అలుగు)కు వైరస్ సోకి, వాటి నుంచి మానవులకు వ్యాపించిందనే దానికి ఆధారాలు లభించలేవని తెలిపారు. అలుగులు వైరస్‌కు వాహకంగా పనిచేయడం లేదని కనుగొన్నట్లు చెప్పారు. ఈ పాంగోలిన్లకు మాత్రం గబ్బిలాల ద్వారా వైరస్ సోకి ఉండొచ్చు అని అభిప్రాయపడ్డారు.

డీజిల్‌పై వ్యాట్ తగ్గించిన ఢిల్లీ ప్రభుత్వం

పది రూపాయల వరకు తగ్గనున్న ధర

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్): ఢిల్లీ ప్రభుత్వం డీజిల్‌పై వ్యాట్‌ను తగ్గించింది. ఈ మేరకు తమ క్యాబినెట్ నిర్ణయించినట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ గురువారం తెలిపారు. డీజిల్‌పై ఉన్న వ్యాట్‌ను 30 నుంచి 16.75 శాతానికి తగ్గిస్తామని ఆయన చెప్పారు. దీంతో ఢిల్లీలో లీటరు రూ.82 ఉన్న డీజిల్ ధర రూ.73.64కు తగ్గుతుందని చెప్పారు. తమ ప్రభుత్వం నిర్ణయం వల్ల వాహన వినియోగదారులకు డీజిల్‌పై లీటరకు రూ.8.36 మేర ఆదా అవుతుందని ఆయన వివరించారు. ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన జాబ్ పోర్టల్‌కు విశేష స్పందన వస్తున్నదని సీఎం కేజీవ్రాల్ తెలిపారు. వారం రోజుల్లోనే సుమారు 7,577 కంపెనీలు రిజిష్టర్ చేసుకున్నాయని చెప్పారు. 2,04,785 ఉద్యోగాల కోసం ఆ సంస్థలు ఈ జాబ్ పోర్టల్‌లో పేర్కొన్నాయన్నారు. ఉద్యోగాల కోసం 3,22,865 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని కేజీవ్రాల్ వెల్లడించారు.

ఆగని పసిడి ధరల పరుగులు

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్): శ్రావణమాసం శుక్రవరాం..వరలక్ష్మీవ్రతం చేసుకునే మహిళలకు పసిడి కన్నీరు పెట్టిస్తోంది. శుభకార్యాలు, పెళ్లిళ్లు చేస్తున్న వారికి అందనంతగా పసిడి పరుగులు తీస్తోంది. దీంతో.. పసిడి ధర కొత్త రికార్డులు సృష్టిస్తోంది.. ఆల్‌టైం హైకి చేరుకుంది.. అమెరికా- చైనా ఉద్రిక్తతలు, కరోనా వైరస్ ప్రతికూల పరిస్థితులు సహా గ్లోబల్ మార్కెట్‌లో బంగారం పరుగులు పెట్టడంతో.. దేశీయంగా పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది.. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.370 పెరగడంతో.. రూ.55,310కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.370 పెరుగుదలతో రూ.50,740కు ఎగసింది. పసిడి ధర క్రమంగా పెరగడం ఇది వరుసగా 8వ రోజు... ఇది ఆల్‌టైమ్ గరిష్ట స్థాయి కావడంతో పసిడి ప్రేమికులు షాక్ తిన్నాల్సి వచ్చింది. మరోవైపు.. వెండి ధర కూడా పెరిగిపోయింది.. రూ.50 పెరగడంతో కిలో వెండి ధర రూ.66,050కు చేరింది. ఢిల్లీ మార్కెట్‌లో కూడా పసిడి ధర పైకే కదిలింది.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.250 పెరగడంతో రూ.51,500కు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.250 పెరుగుదలతో రూ.52,700కు చేరింది.. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్‌కు 0.30 శాతం పెరగడంతో బంగారం ధర ఔన్స్‌కు 1960 డాలర్లకు చేరింది.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

బలోపేతానికి అనుగుణంగా అనేక చర్యలు
సౌకర్యాలు కల్పనతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యం
అధికారులతో సమీక్షలో మంత్రి తలసాని

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్): రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు చేపట్టవలసిన తక్షణ చర్యలపై సమగ్ర నివేదిక రూపొందించాలని పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించాలని,ప్రభుత్వ విద్యనూ బలోపేతం చేయాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని అన్నారు. గురువారం తన కార్యాలయంలో హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు, ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 745 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయని, వాటిలో అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. అందులో భాగంగానే సన్నబియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వారంలో 3రోజులు గడ్డు, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం అందిస్తున్న విసయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందించాలనేది ప్రభుత్వ ఆశయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి త్వరలోనే విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ఒక సమావేశంలో ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తలసాని తెలిపారు. మీ మీ పరిధిలోని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి ఫర్నిచర్, క్రీడా సామగ్రి,ప్రహారీ గోడలు, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం వంటి సమస్యలను గుర్తించి నివేదికలను రూపొందించాలని డిప్యూటీ డీఈవోలను ఆదేశించారు. నివేదికలు తయారుచేసి సమర్పిస్తే ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతోప్రాధాన్యతాక్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 10 నుంచి 20 మందికంటే తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలను గుర్తించి వారిని సమీపంలోని పాఠశాలకు సర్దుబాటు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అధికంగా ఉన్న పాఠశాలల నుంచి అవసరమైన పాఠశాలలకు మార్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులతో పాటు మధ్యాహ్నభోజన వసతిని ఉపాధ్యాయులకు కూడా కల్పించాలని డీఈవోను ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల పై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, దీంతో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో చేపట్టిన పనుల ప్రగతి పై ఐదుగురు డిప్యూటీ డీఈవో స్థాయి అధికారులతో ఒక కమిటీని వేసి పది రోజుల్లో పనులను తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని డిఈవో వెంకట నర్సమ్మను మంత్రి ఆదేశించారు.

ఆదాయపన్ను గడువు సెప్టెంబర్ 30 వరకు పెంపు

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్): ఆదాయపు పన్ను సమర్పించడానికి గడువును మరోసారి పొడ ఇగించారు. 20119-20ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఐటి రిటర్నులను సెప్టెంబర్ 30 వరకు చెల్లించవచ్చని కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) తాజాగా ప్రకటించింది.. గతంలో విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఈ గడువు జులై 31తో ముగిసిపోనుంది.. దీంతో.. మరోసారి పొడిగించిన కేంద్రం... సెప్టెంబర్ 30వ తేదీ చివరి తేదీగా నిర్ణయించింది.. కరోనా సంక్షోభం నేథ్యంలో పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు ఆదాయ పన్నుశాఖ అధికారులు.. కాగా, 2018-19 ఆర్థిక సంవత్సర ఐటీ రిటర్నులు చెల్లిండానికి గడువును పొడిగించడం ఇది మూడోసారి కావడం విశేషం.

నిబంధనల మేరకు జంతువధ

-ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్): బక్రీద్ సందర్భంగా జంతువధ జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హైకోర్టు ఆదేశించింది. జంతువధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోర్టు ఆదేశించింది.

ఒంటెల అక్రమ రవాణా, వధ నిరోధించాలని డాక్టర్ శశికళ పిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశాలతో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జంతువధ కేంద్రాలను తనిఖీ చేశామని, జంతువధపై రెండు కేసులు నమోదు చేసినట్లు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. జంతువధ నిబంధనల ప్రకారమే జరగాలని న్యాయస్థానం పేర్కొంది. జంతుమాంసం ద్వారా వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, చైనాలో గబ్బిలాలు తినడం ద్వారా కరోనా వచ్చిందన్న ప్రచారం ఉందని హైకోర్టు ప్రస్తావించింది. రెండు వారాల్లో పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. అలాగే బక్రీద్ సందర్భంగా జంతువధ జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హైకోర్టు ఆదేశించింది. బక్రీద్ సందర్భంగా ఎవరైనా జంతువుల అక్రమవధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. మాంసం షాపులను తనిఖీ చేస్తున్నారా, లేదా అని హైకోర్టు జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నించింది. ఈ వివరాలన్నింటితో రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది .

చరిత్రలో నేటినిజం

కం॥ విసుగొందక భవుసిగాలుచి-
పసగలగిన సటనజూప - భక్తావనుటో
అసమాక్షుడు సటజనపతో
రసవర్షమ్మును గురిసె 'శరత్బాబు' కబుసన్!!

(జులై 31 శరత్‌బాబు జన్మదినం..)

-రాధశ్రీ

సెల్: 9494481210

రాఫెల్‌తో వైమానిక దళం మరిత బలోపేతం

నేటినిజం
శుక్రవారం 31-7-2020

ఆధునిక యుద్ధనీతులు మారినప్పటికీ రణరంగంలో శత్రుసేనలను చీల్చి చెండాడాలంటే ఆధునిక ఆయుధ సంపత్తి ఉండాల్సిందే. అదికూడా ఆధునిక సాయుధసంపత్తి అయి ఉండాలి. భారతదేశ చరిత్రనే తీసుకుంటే క్రీస్తు పూర్వ వరకు మనదేశం విశాల భారతంగా ఉంటూ..శత్రుసైనికులకు దుర్భేద్యంగా ఉండేది. భారత దేశంపై కన్నెత్తి చూడాలంటేనే పరాయిదేశాల వాళ్లు భయపడేవాళ్లు. అందులో చైనా కూడా ఉంది. చిన్న చిన్న సామంత రాజ్యాలు ఉన్నా విశాల భారతానికి ఆదినుంచీ చక్రవర్తులు పాలిస్తూనే వచ్చారు. కానీ బుద్ధిడి ప్రభావంతో పాలకుల ఆయన మోజులో లేదా భ్రమలో పడి శాంతిమంత్రం జపిస్తూ సైన్యాన్న బలోపేతం చేయడం.. సైనిక శక్తిని పెంచుకోవడంలో మునుపటి విధానాలను ఆయా రాజులు పక్కన పెట్టారు. అశోక చక్రవర్తి కూడా ఇందుకు అతీతుడేం కాదు. బుద్ధుడి శాంతిమంత్రంలో పడి రాజులు శాంతిజపం ఆలపిస్తూ రాజ్యాలను ఐనికపరంగా నిర్వీర్యం చేశారు. దీంతో శత్రుదేశాల వారు భారత్‌పై దండెత్తి వస్తూ ఆక్రమించుకున్నారు. అలా అఫ్ఘనిస్తాన్ వరకు గాంధర దేశంగా విస్తరించిన ప్రాంతాన్ని మనం కోల్పోవాల్సి వచ్చింది. విశాల భారతదేశం కాస్తా స్వాంత్ర్యం వచ్చాక మరింతగా కుంచించుకుని పోయింది. మనదేశ రాజులు యుద్ధాలు చేసి ఇతర రాజ్యాలను ఏనాడూ కబళించలేదు. అప్పట్లో చైనాతో కూడా మంచి వ్యాపార సంబంధాలు ఉండేవి. కానీ ఆధునిక ప్రపంచంలో ఇప్పుడు యుద్ధనీతి అన్నది తప్పినసరి అయ్యింది. చైనా లాంటి దేశాలు ఇదివరకే మన భూభాగాలను అనేకం ఆక్రమించుకున్నారు. టిబెట్, హాంగ్‌కాంగ్ లాంటి ప్రాంతాలను గుప్పిట పెట్టుకున్నాయి. అయినా వారి రాజ్యాకాంక్ష తీరలేదు. దీంతో చైనాతో పోరు వస్తే సర్వసన్నద్ధంగా ఉండాల్సిన అవసరాన్ని మనం పదేపదే గుర్తుకు తెచ్చుకుంటున్నాం. ఇటీవల గల్వాన్‌లో చైనా దాడిలో మనం 20మంది సైనికులను కోల్పోయాం. ఈ దశలో బుధవారం దేశ భాగంలోకి చేరుకున్న రఫేల్ యుద్ధ విమానాలు మన వైమానిక దళాన్ని పటిష్టం చేసినవనే చెప్పాలి. రణరంగంలో శత్రువుతో హోరాహోరీ తలపడే వేళ మన వైమానిక దళానికి సమర్థవంతంగా తోడ్పడగలవనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.

రక్షణ బలగాలకు సమర్థవంతంగా సేవలందించ గల మెరికల్లాంటి యుద్ధ విమానాల కోసం మన దేశం జరుపుతున్న అన్వేషణ ఈనాటిది కాదు. సరిహద్దుల్లో చైనా కుంపట్లు రాజేస్తున్నది. పాకిస్తాన్ ఎప్పటిమాదిరే కయ్యానికి కాలుదువ్వుతున్నది. కుట్రదారులతో నిత్యం మనకు కంట్లో నలుసులా ఉంటోంది. ఈ పరిణామాలన్నీ మన రక్షణ సంసిద్ధత పెరగ వలసిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

వాస్తవాధీన రేఖ వద్ద చైనాతో మనకున్న వివాదం నేపథ్యం రఫేల్ యుద్ధవిమానాల రాక నిజంగానే మన వైమానిక దళ బలోపేతాన్ని సూచిస్తున్నది. ఒకప్పుడు పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో రక్షణ దళాలకు విజయాలు సాధించిపెట్టిన మిగ్-21 బైసన్, జాగ్వార్ విమానాలు నేటి ఆధునిక యుద్దాల్లో సరిపోవని , అవి తరచు ప్రమాదాల్లో చిక్కుకుంటున్నాయని వైమానిక దళం గుర్తించింది. తక్షణం యుద్ధం వస్తే రణరంగంలోకి దూకడానికి అనువైన ఆధునిక వైమానిక సంపత్తి మన దగ్గరలేదన్న సంగతిని గుర్తు చేసింది. ఇవన్నీ గమనించే రఫేల్ యుద్ధ విమానాల ఎంపిక చేయడం జరిగింది. అమెరికా తయారీ ఎఫ్/ఏ-18, ఎఫ్-16, రష్యా మిగ్-35, స్వీడన్ తయారీ గ్రిపెన్ తదితర విమానాల సామర్థ్యాన్ని పరీక్షించారు.

మన అవసరాలకు అనుగుణంగా లేవన్న కారణంతో తిరస్కరించారు. చివరకు రఫేల్ తోపాటు బ్రిటన్, జర్మనీ, స్పెయిన్, ఇటలీ దేశాల కన్వార్షియం ఉత్పత్తి చేసే టైఫూన్లు మిగిలాయి. ఈ రెండింటిలో రఫేల్ అన్నివిధాలా మెరుగైనదని తేల్చారు. మొత్తానికి మన బలగాలు కోరుకుంటున్న రఫేల్ విమానాలు ముంగిట్లోకి వచ్చాయి. అయితే వీటిని ఖరారు చేసేనాటికి చైనాతో మనకు ఈ స్థాయి వివాదం లేదు. మన చుట్టూ వున్న దేశాల్లో చైనా తన ప్రాబల్యాన్ని పెంచుకుంటున్న వైనంపై మన రక్షణ రంగ నిపుణులకు అవగాహన వున్నా, ప్రధానంగా పాకిస్తాన్‌ను దృష్టిలో వుంచుకునే 36 యుద్ధ విమానాలు సరిపోతాయని అంచనా వేశారు. కానీ మారిన పరిస్థితుల్లో పాక్‌తో వున్న అధీన రేఖతోపాటు చైనాను ఢీకొనడానికి ఎల్‌ఏసీ వద్ద కూడా మోహరించడం తప్పనిసరన్నది నిపుణుల భావన. రెండు దశాబ్దాల తరువాత ఇలా ఓ బలమైన ఆయుధం చేరినందున భారత వైమానికదళం కచ్చితంగా బలోపేతం అవుతుంది. మొత్తం 36 విమానాల్లో తొలివిడతగా ఫ్రాన్స్ అందించిన పదివిమానాల్లో ఐదు శిక్షణ నిమిత్తం అక్కడే ఉండగా, ఇప్పుడు భారత్ చేరిన ఐదు విమానాల్లో రెండు శిక్షణకు సంబంధించినవి, మూడు మాత్రమే యుద్ధంలో ఉపకరించేవి. వీటిని వినియోగం లోకి తెచ్చే పక్రియకు ఎలాగూ మరికొన్ని వారాలు పట్టబోతున్న తరుణంలో, మిగతా ఐదూ కూడా వచ్చిచేరితే కొంతలో కొంత ధైర్యం. ఎవరు అధికారంలో ఉన్న సైకశక్తిని పెంచుకోవాల్సిందే. ఇతర దేశాలతో శాంతిమంత్రం జపించడానికి ఇది బుద్ధుడి కాలం కాదు. నరేంద్రమోదీ కారణంగానే రాఫెల్ సుసాధ్యమైందంటూ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్య కాంగ్రెస్‌కు ఆగ్రహం కలిగించింది. .రాఫెల్ రాక కొద్దినెలల ముందే జరిగివుంటే ఇంత హడావుడి ఉండేదో లేదో తెలియదు కానీ, చైనాతో కయ్యం పతాకస్థాయిలో ఉన్న స్థితిలో దీనికి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. గతంలో పాకిస్థాన్ యుద్ధవిమానాలతో దీనిని పోల్చిన మీడియా ఇప్పుడు చైనా యుద్ధ విమానాలతో దీని బలాన్ని బేరీజు వేస్తున్నది. మొత్తంగా మన వైమానికి దళాన్ని ఇది బలోపేతం చేస్తుందనడంలో సందేహం లేదు. భారత భూభాగంమీద కన్నేసినవారు వీటిరాకతో వొణికిపోతున్నారని రోణమంత్రి రాజ్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు గమనిస్తే నిజంగానే ఇదో గొప్ప నిర్ణయమని గుర్తించాలి. దేశరక్షణను మించిన ఘనమైన కర్తవ్యం వేరొకటి లేదని ప్రధాని కూడా సంస్కృతంలో ట్వీట్ చేశారు. అమ్ముల పొదిలోకి ఒక బలమైన ఆయుధం వచ్చిచేరినప్పుడు గర్వించాల్సిందే.

విద్యావ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం

మూడేళ్ల నుంచి 18 ఏళ్ల వరకు నిర్బంధ విద్య
కొత్త విధానంలో ఇంటర్ విద్య రద్దు
నాలుగేళ్లుగా డిగ్రీ విద్యలో మార్పు
కేబినేట్ వివరాలు వెల్లడించిన ప్రకాశ్ జవదేకర్

న్యూఢిల్లీ,జూలై 30(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థలో వినూత్న మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు నూతన జాతీయ విద్యా విధానానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే మానవ వనరుల శాఖ పేరును విద్యాశాఖగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. నూతన విద్యా విధానంలో భాగంగా మూడేళ్ల నుంచి 18 ఏళ్ల వరకు విద్యను కేంద్రం తప్పనిసరి చేసింది. విద్యార్థులపై కరికులమ్ భారం తగ్గించాలనేది నూతన విధానం ఉద్దేశమని స్పష్టం చేసింది. 2030 నాటికి అందరికీ విద్య అందించాలనేది తమ లక్ష్యమని పేర్కొంది. బహుభాషల బోధన దిశగా నూతన విద్యా విధానం ఉండ నున్నట్టు తెలిపింది. ఈ మేరకు విద్యావిధానంలో మార్పులపై కేబినేట్ నిర్ణయాలను మంత్రి జవదేకర్ మీడియాకు వెల్లడించారు. ఉన్నత విద్యలో ప్రధాన సంస్కరణలు తీసుకువచ్చేందుకు తెచ్చిన జాతీయ నూతన విద్యా విధానం - 2020కి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రసారశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ 21వ శాతాబ్దపు జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)కు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ అధ్యతన జరిగిన సమావేశంలో ఆమోద్ర వేసినట్లు చెప్పారు. 34 ఏళ్లుగా విద్యా విధానంలో ఎలాంటి మార్పులు జరుగలేదని గుర్తు చేశారు. దీన్ని మొత్తం సమాజం, దేశం, ప్రపంచ విద్యావేత్తలు స్వాగతిస్తారని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది చరిత్రాత్మకమైన రోజని, 34 ఏళ్ల తర్వాత దేశంలో నూతన విద్యా విధానం (ఎన్ఈపీ) వచ్చిందని ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి అమిత్ ఖరే తెలిపారు. 'నూతన విద్యా విధానం, సంస్కరణల అనంతరం 2035 నాటికి 50 శాతం స్కూల్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్)ను సాధిస్తామని పేర్కొన్నారు. ఎన్ఈపీలో సంస్థల కోసం గ్రేడింగ్ చేయబడ్డ విద్యా, అడ్మినిస్ట్రేటివ్, ఫైనాన్షియల్ స్వయం ప్రతిపత్తి, ఉన్నత కోసం ఒకే రెగ్యులేటర్, అనేక 'తనిఖీల' స్థానంలో అనుమతుల కోసం స్వీయ వెల్లడి ఆధారిత పారదర్శక వ్యవస్థ కింద పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 'మన దేశంలో 45వేల అనుబంధ కళాశాలలు ఉన్నాయని, గ్రేడెడ్ స్వయం ప్రతిపత్తి కింద, అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్, ఫైనాన్షియల్ స్వయం ప్రతిపత్తి వారి అక్రిడిటేషన్ స్టేటస్ ఆధారంగా కాలేజీలకు ఇవ్వబడుతుందని చెప్పారు. ప్రాంతీయ భాషల్లో ఈ-కోర్సులు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వర్చువల్ ల్యాబ్‌లను అభివృద్ధి చేసి నేషనల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ ఫోరం (నెట్ ఎఫ్) రూపొందిస్తున్నట్లు ఖరే వివరించారు. ఎన్ఈపీ 2020 రూపకల్పనలో విస్తృత సంప్రదింపుల పక్రియను అవలంభించామని తెలిపారు. మొత్తం 2.5లక్షల గ్రామ పంచాయతీలను ఆన్‌లైన్ వేదిక ద్వారా సంప్రదించామని, ప్రభుత్వాలు, డిపార్ట్‌మెంట్లు, విద్యావేత్తలు, సామాన్య ప్రజల అభిప్రాయాలు తీసుకున్నట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం ఉన్న విధానంలో కేంద్రం భారీ మార్పులు తీసుకువచ్చింది. కొత్తగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం ప్రకారం..ప్రస్తుతం ఉన్న 10 ప్లస్ 2 ప్లస్ 3 అంటే పదో తరగతి, ఇంటర్, డిగ్రీ విధానాన్ని 5ప్లస్ 3ప్లస్ 3ప్లస్ 4 మార్చారు. ప్రాథమిక విద్యకు దేశవ్యాప్తంగా ఒకే కరికులమ్ అమలు చేయనున్నారు. కొత్త విధానంలో ఇంటర్ విద్యను రద్దు చేసి.. డిగ్రీ విద్యను నాలుగేళ్లుగా మార్పు చేశారు. ఆరో తరగతి నుంచే విద్యార్థులకు కోడింగ్, ప్రోగామింగ్ కరికులమ్ ప్రవేశపెట్టనున్నారు. ఆరో తరగతి నుంచే వొకేషన్ కోర్సులను తీసుకురానున్నారు. విద్యార్థులపై పాఠ్యాంశాల భారం తగ్గించి కాన్సెప్ట్ నేర్పే ప్రయత్నం చేయనున్నారు. కాగా, ప్రస్తుతం ఉన్న జాతీయ విద్యా విధానాన్ని 1986లో ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 1992లో దాన్ని సవరించారు. కాగా, బీజేపీ 2014 ఎన్నికల మేనిఫెస్టోలో దేశంలో నూతన విద్యా విధానం తీసుకురానున్నట్టు చెప్పిన సంగతి తెలిసిందే.

ఒప్పందంలో మూడేళ్ల ఆసల్యం

2017లోనే రాఫెల్స్ రావాల్సి ఉంది

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): మూడేళ్ల ఆలస్యంగా రాఫెల్ యుద్ధ విమానాలు మన గడ్డకు చేరుకున్నాయి. 2017లోనే ఇవి రావాల్సి ఉంది. అయిదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లో పర్యటించినప్పుడు రూ. 59,000 కోట్లు వ్యయం కాగల 36 రఫేల్ యుద్ధ విమానాలు అందించడానికి ఆ ప్రభుత్వంతో అవగాహన కుదిరింది. అనంతరం 2016 సెప్టెంబర్‌లో ఒప్పందంపై సంతకాలయ్యాయి. అధినేతలమధ్య అవగాహన కుదిరినప్పుడు రెండేళ్లలో... అంటే 2017లో ఈ యుద్ధ విమానాలను మన దేశానికి అందిస్తామని ఫ్రాన్స్ హామీ ఇచ్చింది. అయితే ఒప్పందం ఖరారులో జరిగిన జాప్యం వల్ల మరో మూడేళ్ల సమయం తీసుకుని తొలివిడతగా అయిదు విమానాలను మనకు అందజేశారు. ఈ యుద్ధ విమానాలు హరియాణాలోని అంబాలా వైమానిక దళ స్థావరానికి బుధవారం చేరుకున్నాయి. ఈ విమానాలను ఎల్‌ఏసీకి సమీపాన వున్న లదాఖ్‌కు తరలించ బోతున్నట్టు చెబుతున్నారు. రాఫెల్ లాంటి ఆధునిక యుద్ధవిమానాలు అసవరమని వైమానిక దళం 2000 సంవత్సరం నుంచే చెబుతూ వస్తోంది. చివరకు 4.5 జనరేషన్ బహుళ విధ యుద్ధ విమానాలు అత్యవసరమని 2004లో తుది నిర్ణయాని కొచ్చారు. ఈ విమానాలను డసాల్ట్ కంపెనీ ఉత్పత్తి చేసేది. మన దేశానికి ఒప్పందం కుదిరింది కూడా దాని తోనే. కానీ సాంకేతిక పరిజ్ఞానం బదిలీ విషయంలో పేచీ పెట్ట డంతో అది కాస్తా మూలనబడింది. రూ. 54,000 కోట్ల వ్య యం కాగల ఆ ఒప్పందం ప్రకారం డసాల్ట్ సంస్థ 126 రఫేల్ యుద్ధ విమానాలను సమకూర్చాలి. మూడేళ్లలో 18 విమానాలు అందజేయడంతో పాటు మిగిలిన 108 యుద్ధ విమానాలనూ హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ ఏఎల్)లో ఉత్పత్తి చేసేందుకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేస్తానని చెప్పింది. ఏమైతేనేం పాత ఒప్పందం స్థానంలో కొత్త ఒప్పందం ఖరారయింది .ప్రభుత్వం చాలా చురుగ్గా నిర్ణయాలు తీసుకుంటే తప్ప మంజూరైన 42 స్క్వాడ్రన్ లకూ అవసరమైన యుద్ధ విమానాలు సమకూరవు. ఇప్పటికే సుఖోయ్ 30 ఎంకేఐ, మిగ్ 29 యుద్ధ విమానాలు 33 కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదిరింది. అలాగే హెచ్‌ఏఎల్ రూపొందించిన తేజస్ మార్క్1 తేలికపాటి యుద్ధ విమానాలు, తేజస్ మార్క్2 యుద్ధ విమానాలు, అధునాతన మధ్యశ్రేణి యుద్ధ విమానాలు (ఏఎంసీఏ) వరసగా అందబోతు న్నాయి. ఇవన్నీ పూర్తిగా అందేలోగానే ఇప్పటికేవున్న సుఖోయ్, మిరేజ్ మిగ్ లను ఆధునీకరించడం అత్యవసరం. యుద్ధం అవసరం లేని, ఘర్షణలకు తావులేని ప్రపంచం కోసం కృషి చేయడం ముఖ్యమే. అయితే మనం బలమైన స్థితిలో వుంటేనే ఆ ప్రయత్నాలు సత్ఫలితాలిస్తాయి. ఇప్పటికే రాఫెల్ చాలా దేశాల దగ్గర ఉంది. అనేక యుద్దాల్లో అది తన సమర్థతను రుజువు చేసుకుంది. రాఫెల్‌ను ఆలస్యంగా సమకూర్చుకున్నది మనమే. అందుకే కాబోలు, భారత రాజకీయ నాయకులు, మీడియా రాఫెల్‌కు ఇస్తున్న ఈ ప్రాధాన్య నికి చైనాతో తలెత్తిన ఉద్రిక్తతలే అసలు కారణమని అక్కడి పత్రికలు విశ్లేషిస్తున్నాయి. అత్యాధునిక అస్త్రశస్త్రాలు పొట్టన నింపుకొని యుద్ధానికి సిద్ధంగా వాలబోతున్న విమానాలనే కొనుగోలు చేస్తున్నందున వీటి ధర పెరిగిందన్నది బీజేపీ వాదన. చైనా వీరంగం వేస్తున్న ఈ కీలకతరుణంలో రాఫెల్ రాక కచ్చితంగా వైమానికి దళాన్ని బలోపేతం చేసేదిగాను, భారత రక్షణ రంగాన్ని ఇనుమడింపచేసేదిగా ఉందనడంలో సందేహం లేదు.

హైదరాబాద్ బ్రాండ్‌కు గండి

ప్రైవేట్ ఆస్పత్రుల తీరుతో ప్రతిష్టకు మసక
కరోనా కష్టాల్లో దోపిడీకి తెగిస్తున్న కార్పోరేట్ ఆస్పత్రులు

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): అంతర్జాతీయ నగరంగా పేరుగాంచిన హైదరాబాద్ ప్రభ కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల కారణంగా మసక బారుతోంది. కరోనా నేపథ్యంలో ఇక్కడి ఆస్పత్రులు డబ్బుల కోసం ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న వ్యవహారం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. హైదరాబాద్‌కున్న బ్రాండ్ ఇవేజ్ దెబ్బతింటుందని పలువురు ప్రముఖులు వ్యాఖ్యానించారు.

తాజాగా దక్కన్ ఆస్పత్రి వ్యవహారంపై మంత్రి కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనాతో మృతి చెందిన వ్యక్తి శవాన్ని ఇవ్వడానికి లక్షల్లో డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ చేయాలని మంత్రి ఈటెలను కోరారు. హైదరాబాద్‌కు ప్రపంచ వ్యాప్తంగానే ఓ బ్రాండ్ ఇమేజ్ ఉంది. హైదరాబాద్‌కు మరింత శోభ తెస్తామని, సమస్యలు లేకుండా చేయడంలో ప్రయత్నాలు సాగుతున్నాయి. నగరంలో వసతులు, మంచినీటి సమస్యలు తీర్చే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్న పాలకుల హామీలు నెరవేరుతున్న క్రమంలో కరోనా పేరుతో వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ ఇలీవల పతాకశీర్షికల్లో ప్రచురితం అవుతోంది. నగరం చారిత్రకంగా ఎంతో భాసిల్లింది. ఇక్కడ తరతమ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు జీవిస్తున్నారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. సిఎం కెసిఆర్ కఠిన నిర్ణయం మేరకు ఆక్రమణల తొలగించి,నగరాన్ని అద్భుతంగా తీర్చి దిద్దే ప్రయత్నాలు సాగుతున్నాయి. నగరంలో అడ్డదిడ్డంగా కట్టడాలకు, ఆక్రమణలకు, నాలాలను ఆక్రమణలకు బాధ్యులైన గత అధికారులు, బిల్డర్లు, రియల్టర్లపై చర్యలు తీసుకుంటే కొంత భయం ఉండేది. ఇష్టారాజ్యంగా కట్టడాలు వెలుస్తున్నా పట్టించుకోవడం లేదు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కూడా సక్రమంగా సాగడంలేదు. దీనికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాల్సి ఉంది. ఐదేళ్లలో నగరాభివృద్ధి విషయంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోంది. మున్సిపల్ శాఖ మంత్రిగా కెటిఆర్ బాధ్యతలు నిర్వహించడంతో నగర సుందరీకరణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అయితే రియల్టర్ల పాపానికి ప్రజలు బలవుతున్నారు. ఎప్పుడు వర్షాలు పడ్డా భారీ వర్షాల దెబ్బకుచెన్నై, ముంబయి, దిల్లీ వంటి మహా నగరాలు కుదేలయ్యాయని మాత్రమే చూస్తున్నాం. రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు వర్ష నీటి ప్రవాహాలకు ఉద్దేశించిన నాలాలెన్నో అక్రమ నిర్మాణాల బారిన పడడంతో రాజధాని నీటమునగడానికి కారణభూతమైంది. అందుకే గుర్తించిన అక్రమ కట్టడాలను కూల్చివేయడం, నాలాల ఆక్రమణలను తొలగించడం కోసం తీవ్ర ప్రయత్నాలు సాగుతున్నాయి. తీసుకున్న నిర్ణయాలు పక్కాగా అమలు కావడానికి మరింత చిత్తశుద్ధి అవసరం. హైదరాబాద్‌ను ఓ రకంగా సీమ గూండాలు ఆక్రమించుకుని తమ రియల్ వ్యాపారానికి సర్వనాశనం చేశారు. ఇక్కడి భూములను ఆక్రమించుకుని అడ్డదిడ్డంగా ఇళ్లు కట్టి సొమ్ము చేసుకున్నారు. హైటెక్ సిటీ ఎంత డొల్లగా నిర్మితమయ్యిందో డ్రైనేజీ వ్యవస్తను చూస్తే అర్థం అవుతుంది. రాజకీయ నాయకుల ఆక్రమణల వల్లనే ఇవాళ నగరం అస్తవ్యస్తంగా తయారయ్యింది. ఇంకా అక్రమ కట్టడాలు, చెరువుల ఆక్రమణలు కనిపిస్తున్న నేపథ్యంలో కఠిన చర్యలకు ఉపక్రమించాల్సి ఉంది.

కిర్లోస్కర్ కమిటీ నివేదిక ప్రకారం 390 కి.మీ. నాలాలుంటే, మూసీకి దారితీసే 170 నాలాలపై నూరు శాతం అక్రమ నిర్మాణాలున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. వాటన్నింటినీ తొలగిస్తామంటున్న కేసీఆర్, ఇక ముందూ అక్రమ నిర్మాణాల్ని ఉపేక్షించేది లేదన్నారు. రాజధానిలో 165 చెరువులు అసలు కనిపించ డమే లేదని రెవిన్యూ అధికారుల రికార్డులు చెబుతున్నాయి. అడ్డగోలుగా నిబంధనలు ఉల్లంఘించిన మహానగర పాలక సంస్థ అధికారులు బిల్డర్లతో లాలూచీపడి అక్రమ నిర్మాణాలకు కారణభూతులయ్యారు. అనుమతులు ఇచ్చిన అధికారుల్ని, సంపాదించిన బిల్డర్లను పదిలేసి, జీవితకాల కష్టార్జితాన్ని ధారపోసి ఇళ్లు కొనుక్కొన్న వారిని రోడ్డున పడేస్తున్నారు.ఇవన్నీ సరిదిద్దే క్రమంలో మంత్రి కెటిఆర్ తీవ్ర కృషి చేస్తున్నారు. హరితహారం, గ్రీన్‌ఛాలెంజ్‌లతో హైదరాబాదం వాతావరణం మెరుగయ్యింది. అలాగే అంతర్జాతయ సంస్థల రాకతో బ్రాండ్ పెరుగుతోంది. దీనికి ఫార్మారంగం తోడవుతోంది. ఈ దశలో కొన్ని ఆస్పత్రుల కక్కుర్తి కారణంగా చెడ్డపేరు వచ్చేలా ఉంది.

ఒకే కుటుంబంలో కరోనాకు ముగ్గురు బలి

ఇతరత్రా సమస్యలతోనే అంటున్న ఆస్పత్రి
శవం ఇవ్వడానికి డబ్బుల డిమాండ్‌తో ఆందోళన

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ ఒకే కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులను బలితీసుకుంది. వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు చనిపోవడం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది. ఒకవైపు అయినవారంతా కళ్లముందే కన్నుమూస్తుంటే...మరోవైపు ఆస్పత్రుల ధనదాహానికి కుటుంబ సభ్యులు తీవ్ర వేదనకు గురికావాల్సి వచ్చింది. చనిపోయిన వారి శవాలను ఇవ్వడానికి లక్షల్లో బ్బు డిమాండ్ చేయడం వారి ధనదాహాన్ని బయటపెట్టింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామానికి చెందిన ఆన్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి (60), భార్య సుకుమారి (55), కుమారుడితో కలిసి చంపాపేటలోని ఆర్టీసీ కాలనీలో ఉంటున్నారు. ఆయన సోదరుడి కుమారుడు అడ్వకేట్ అన్‌రెడ్డి హరీష్ రెడ్డి (37) తన భార్యా పిల్లలతో కలిసి ఇదే డివిజన్‌లోని రెడ్డికాలనీలో ఉంటున్నారు. భూ వివాదానికి సంబంధించిన అంశంపై వీరంతా ఇటీవల ఒకే కారులో స్థానికంగా ఉన్న ఓ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లివచ్చారు. ఆ తర్వాతి మూడురోజులకే అడ్వకేట్ హరీష్‌రెడ్డికి శ్వాస సంబంధ సమస్యలు తలెత్తాయి. దీంతో ఆయన కోవిడ్ పరీక్ష చేయించగా, పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఆయన భార్య, ఐదేళ్ల కూతురికి కూడా పాజిటివ్ వచ్చింది. బాబాయ్ సత్యనారాయణ రెడ్డి, పిన్ని సుకుమారి, వారి 21 ఏళ్ల కుమారుడికి కూడా వైరస్ నిర్ధారణ అయింది. జూలై మొదటి వారంలో హరీష్‌రెడ్డికి శ్వాస సంబంధ సమస్యలు తలెత్తాయి. చికిత్స కోసం బంధువులు సికింద్రాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా ఇన్సూరెన్స్‌పై చికిత్సలు అందించేందుకు వారు నిరాకరించడంతో ఆయన్ను బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన ఈ నెల 23న మృతి చెందారు. చికిత్స కోసం రూ. 16 లక్షల వరకు వెచ్చించినా ఆయన్ను కాపాడుకోలేకపోయారు. హరీష్‌రెడ్డికి కోవిడ్ నిర్ధారణ కావడంతో ఆయనకు సన్నిహితంగా మెలిగిన బాబాయ్ సత్యనారాయణరెడ్డి, పిన్ని సుకుమారికి కూడా కోవిడ్ పరీక్షలు నిర్వహించగా, పాజిటివ్ నిర్ధారణ అయింది. జూలై 10న వారిద్దరు చికిత్స కోసం తొలుత సోమాజిగూడలోని దెక్కన్ ఆస్పత్రిలో చేరారు. రెండ్రోజుల చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయి హోం ఐసోలేషన్‌కు వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన రెండ్రోజులకే సత్యనారాయణరెడ్డి తీవ్ర ఆయాసం, జ్వరంతో బాధపడుతుండటంతో ఆయన్ను చికిత్స కోసం జూలై 15న మళ్లీ ఇదే ఆస్పత్రిలో చేర్పించారు.తర్వాత ఆయన భార్యకు కూడా శ్వాస సమస్యలు తలెత్తాయి. శరీరంలో ఆక్సిజన్ శాతం కూడా తక్కువగా ఉంది. ఆమెను కూడా దెక్కన్ ఆస్పత్రిలోనే చేర్పించేందుకు కుమారుడు యత్నించాడు. అయితే పడకలు లేవని చెప్పి ఆమెను చేర్చుకునేందుకు నిరాకరించారు. తెలిసిన వైద్యుడి సహాయంతో ఆమె గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. అప్పటికే ఆమెకు మెదడులో రక్తం గడ్డకట్టడంతో శనివారం బ్రెయిన్ డెడ్ స్థితికి చేరుకుంది. పరిస్థితి విషమించి మంగళవారం (28న) ఉదయం మృతి చెందగా, దెక్కన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె భర్త సత్యనారాయణరెడ్డి కూడా ఇదేరోజు రాత్రి మృతి చెందారు. సత్యనారాయణరెడ్డికి కోవిడ్‌తో పాటు హార్ట్ , కిడ్నీ సంబంధ సమస్యలు కూడా ఉన్నాయి. ఐసీయూలో ఉంచి చికిత్సలు అందించాం. ఆయనకు వాడుతున్న మందులు, చేస్తున్న వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులకు వివరించాం. మల్టీపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న ఆయన్ను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించాం. అయినా ఫలితం లేకుండా పోయిందని వివరించారు. కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదుఅని దెక్కన్ ఆస్పత్రి యాజమాన్యం వివరణ ఇచ్చింది. మా అమ్మనాన్నలను చికిత్స కోసం ముందు దెక్కన్ ఆస్పత్రికి తీసుకెళ్లాను. కోవిడ్ పాజిటివ్ అని తెలిసి కూడా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. రెండు రోజుల తర్వాత నాన్న ఆరోగ్య పరిస్థితి విషమించడం తో చికిత్స కోసం మళ్లీ అదే ఆస్పత్రికి తీసుకెళ్లాను. 15వ తేదీన అడ్మిట్ చేశాను. పది రోజులకు రూ. 17.50 లక్షల బిల్లు వేశారు. ఇప్పటికే రూ. 8 లక్షలు చెల్లించాను. ఇదే సమయంలో నాకు కూడా కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. ఇటు అమ్మ దగ్గరకు, అటు నాన్న దగ్గరకు వెళ్లలేని నిస్సహాయ స్థితిలో ఉన్నా. బిల్లు చెల్లించాల్సిందిగా ఆస్పత్రి వాళ్లు పదేపదే ఫోన్లు చేశారు. కోవిడ్ పేషంట్‌ని అనే విషయాన్ని కూడా పట్టించుకోలేదు. నాపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చారు. అమ్మ చనిపోయిన రోజే..నాన్న కూడా చనిపోయారు. మిగిలిన బిల్లు చెల్లిస్తేనే.. మృతదేహం అప్పగిస్తామ

కరోనాకు మార్కెట్లోకి హెటిరో మందు

-ఫావిపిరవిర్ ట్యాబ్లెట్ల విడుదలకు రంగం సిద్ధం

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): ప్రముఖ ఫార్మా సంస్థ హెటిరో కరోనా మందుకు సంబంధించి ఓ శుభవార్త చెప్పింది. ఇప్పటికే కరోనా చికిత్సలో భాగంగా అందిస్తున్న రెమ్డిసివిర్‌కు జెనిరిక్ మందుగా కోవిఫర్ పేరుతో వయల్స్‌ను(ఇంజెక్షన్స్) అందుబాటులోకి తెచ్చిన ఈ సంస్థ మరో ముందడుగు వేసింది. కరోనాకు మందుగా 'ఫావిపిరవిర్' పేరుతో ట్యాబ్లెట్లను భారత్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. 'ఫావిపిరవిర్' అనే యాంటీ వైరల్ డ్రగ్ ట్యా÷-లబెట్లకు జెనిరిక్ మందుగా 'ఫావిపిరవిర్'ను వినియోగంలోకి తేనున్నట్లు హెటిరో బుధవారం ప్రకటించింది. 'ఫావిపిరవిర్' పేరుతో అందుబాటులో రానున్న ఈ కరోనా మెడిసిన్ ఒక్కో ట్యా÷-లబెట్ ధర 59 రూపాయలుగా నిర్ణయించింది. 'ఫావిపిరవిర్' ఉత్పత్తికి, మార్కెటింగ్ చేసుకునేందుకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా(డీసీజీఐ) ఆమోదం కూడా పొందినట్లు హెటిరో స్పష్టం చేసింది. బుధవారం నుంచి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రిటైల్ మెడికల్ దుకాణాల్లో, హాస్పిటల్స్‌లోని మందుల షాపుల్లో 'ఫావిపిరవిర్' లభ్యమవుతుందని తెలిపింది. అయితే.. ప్రిస్క్రిప్షన్ ఉంటే మాత్రమే ఈ ట్యా÷-లబెట్లను కొనుక్కునే వీలుంటుందని పేర్కొంది. రెమ్డిసివిర్‌కు జెనిరిక్ మందుగా హెటిరో తీసుకొచ్చిన కరోనా మెడిసిన్ 'కోవిఫర్' 100 మిల్లీగ్రాముల వయల్(ఇంజెక్షన్) ధర రూ.5400గా ఆ సంస్థ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

మరో బిజెపి ఎమ్మెల్యేకు కరోనా

-ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన బసవరాజు

బెంగళూరు,జూలై30(ఆర్ఎన్ఎ): కర్ణాటకలో కరోనా వైరస్ కరాళ నృత్యం చేస్తోంది. కరోనా విలయ తాండవానికి ఆ రాష్ట్ర ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు ప్రజా ప్రతినిధులకు కరోనా సోకగా, తాజాగా భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే బసవరాజు మత్తిముడ్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో కర్ణాటకలో కరోనా సోకిన ఎమ్మెల్యేల సంఖ్య మూడుకు చేరింది. ఎమ్మెల్యే బసవరాజు కలబురాగి రూరల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బసవరాజు బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తనను ఇటీవల కలిసిన వారంతా.. కరోనా నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సేడం ఎమ్మెల్యే రాజ్‌కుమార్ పాటిల్, జీవర్గి ఎమ్మెల్యే అజయ్ సింగ్ కు కూడా కరోనా సోకింది. కర్ణాటకలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 1,12,504కు చేరగా, మృతుల సంఖ్య 2,147కు చేరినట్లు ఆ రాష్ట్ర వైద్యాధికారులు వెల్లడించారు. మొత్తం పాజిటివ్ కేసుల్లో 67,447 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఈ మహమ్మారి నుంచి 42,901 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు.

ఆగివున్న లారీని ఢీకొన్న ఆర్టీసి బస్సు

-అక్కిక్కడే మృతి చెందిన బస్సు డ్రైవర్

మెదక్,జూలై30(ఆర్ఎన్ఎ): ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాద ఘటన జిల్లాలోని చేగుంట బైపాస్ వద్ద బుధవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. హైదారాబాద్ నుంచి బస్సు నిర్మల్ వెళ్తుండగా (నిర్మల్ డిపో బస్సు) ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ విశ్వనాథం (41) మృతి చెందారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా దవాఖానకి తరలించినట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

క్యాట్ ఎంట్రెన్స్‌కు నోటిఫికేషన్

-ఆగస్ట్ 5నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): దేశంలోని 6 వందలకు పైగా బిజినెస్ స్కూల్స్‌లో ప్రవేశాలకోసం నిర్వహించే కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)-2020 నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఐఐఎంలలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునేవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఐఐఎం-ఇండోర్ ప్రకటించింది. ఆన్‌లైన్ దరఖాస్తులు ఆగస్టు 5న ప్రారంభమై, సెప్టెంబర్ 16 వరకు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక క్యాట్‌ను ఐఐఎం ఇండోర్ నిర్వహించనుంది. ప్రవేశ పరీక్ష నవంబర్ 29న జరగనుంది. అడ్మిట్ కార్డులను అక్టోబర్ 28 నుంచి పరీక్ష తేదీవరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అయితే అభ్యర్థులు క్యాట్‌కు సంబంధించిన వివరాలకోసం అధికారిక వెబ్‌సైట్ తితిపఇ.జీబి.జీఇ.తినిలో ఎప్పటికప్పుడు చెక్‌చేసుకోవాలని తెలిపింది. క్యాట్ పరీక్షలో మూడు విభాగాలు ఉంటాయి. వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్, డాటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష మొత్తం మూడు గంటలపాటు ఉంటుంది. ప్రతి ఏడాది ఈ ప్రవేశపరీక్షను 2 లక్షలకుపైగా విద్యార్థులు రాస్తారు. మొత్తం 156 నగరాల్లో ఈ ప్రవేశపరీక్షను నిర్వహిస్తారు.

చెట్టును ఢీకొన్న బైకు: వ్యక్తి మృతి

మంచిర్యాల,జూలై30(ఆర్ఎన్ఎ): బైక్ చెట్టుకు ఢీ కొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాద ఘటన జిల్లాలోని తాండూరు మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తిర్యాని మండలానికి చెందిన తొడసం భగవంతరావు అనే వ్యక్తి వేగంగా వచ్చి నీలాయిపల్లి రహదారి పక్కన మోటారు సైకిల్ తో చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని తాండూరు సీఐ బాబురావు తోపాటు మాదారం ఎస్ఐ మానస పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతిలో చిక్కుకుపోయిన రష్యాయువతి

-శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేసిన టిటిడి

తిరుమల,జూలై30(ఆర్ఎన్ఎ): భారత దేశ పర్యటనకు వచ్చి లాక్‌డౌన్ కారణంగా తిరుపతిలో చిక్కుకుపోయిన రష్యా యువతి ఎస్తార్ గురువారం శ్రీవారిని దర్శించుకున్నారు. గత కొన్ని నెలల క్రితం రష్యాకు చెందిన తల్లీ కూతుళ్లు ఒలివియా(55), ఆమె కూతురు ఎస్తర్(32) ఆధ్యాత్మిక పర్యటనకు భారతదేశానికి వచ్చారు. తల్లి ఉత్తరప్రదేశ్‌లోని బృందావనంలో ఉండిపోగా తిరుపతికి వచ్చిన కూతురు ఇక్కడే ఉండిపోయింది. తిరుపతిలో ఓ న్యాయవాది కుటుంబం ఆమెను ఆదరించి భోజన, నివాస వసతిని కల్పించింది. లాక్‌డౌన్ కారణంగా ఇక్కడ ఆమె పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తన ప్రతినిధిని ఆమె వద్దకు పంపి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తల్లిని కూడా తిరుపతికి రప్పిస్తామని ధైర్యం చెప్పారు. రష్యన్ ఎంబసీతో సంప్రదించి ఇద్దరినీ వారి దేశానికి పంపేందుకు సహాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కాగా ఎస్తర్ అభ్యర్థన మేరకు గురువారం టీటీడీ అధికారులు ఆమెకు శ్రీవారి దర్శనం కల్పించారు. తిరుపతిలో ఉండిపోయిన ఎస్తర్ విషయాన్ని తెలుసుకున్న పలువురు స్పందించారు. భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుమార్తె, స్వర్ణభారతి ట్రస్టు ఛైర్మన్ దీపా వెంకట్ తల్లీ,కూతుళ్లతో మాట్లాడి సహాయం అందిస్తున్నారు.

వరంగల్ సెంట్రల్ జైలులో 18మందికి కరోనా

వరంగల్,జూలై30(ఆర్ఎన్): జైళ్ల శాఖలో ఏకంగా... పద్దెనిమిది కరోనా కేసులు బయటపడ్డాయి. వరంగల్ సెంట్రల్ జైలులో... పద్దెనిమిది మంది సిబ్బందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. జైళ్ల శాఖ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని ధృవీకరించారు. హోమ్ క్వారంటైన్‌లో ఉంటూ... చికిత్స తీసుకోవాల్సిం దిగా ఈ సిబ్బందికి వైద్యులు సూచించారు. కాగా... రాష్ట్రంలో 24 గంటల్లో 1,811 కొత్త కేసులు నమోద య్యాయి. ఈ క్రమంలో... రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 60,717కు చేరింది. మొత్తం పదమూడు మంది కరోనా బారిన పడి మరణించారు. దీంతో రాష్ట్రంలో మృతుల సంఖ్య... 503 కు చేరింది. కాగా... 821 మంది కరోనా నుంచి కోలుకున్నారు. దీంతో... కరోనా బారిన పడి కోలుకున్న వారి సంఖ్య 44, 575 కు చేరింది.

రాష్ట్రంలో... ప్రస్తుతం 15,460 యాక్టివ్ కేసులున్నాయి. కాగా... రానున్న రెండు నెలల్లో కరోనా వ్యాప్తికి మరిన్ని అవకాశాలుండే ప్రమాదముందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

రెవెన్యూ అధికారుల తీరుకు మరో రైతు బలి

గజ్వేల్ నియోజకవర్గంలో దళిత రైతు ఆత్మహత్య
గ్రామంలో ఉద్రిక్తత..పోలీసుల మోహరింపు
అధికారుల తీరుపై మండిపడ్డ కాంగ్రెస్, బిజెపి

సిద్దిపేట,జూలై30(ఆర్ఎన్ఎ): రెవెన్యూ అధికారుల వేధింపులు మరో రైతును బలితీసుకుంది. బలవంతపు భూ బదలాయింపు వ్యవహారంతో మనస్తాపం చెందిన ఓ దళిత రైతు...దాన్ని భరించలేక తనువు చాలించాడు. గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం వేలూరుకు చెందిన ఓ దళిత రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన బ్యాగరి నర్సింహులు అనే రైతుకు చెందిన 13 గుంటల భూమిని.. రైతు వేదిక భవనానికి ఇవ్వాలని రెవెన్యూ అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. ఆ కారణంతో భూమిని రికార్డుల్లో కూడా ఎక్కించలేదు. దాంతో మనస్థాపం చెందిన నర్సింహులు బుధవారం పొలం దగ్గరికెళ్లి పురుగుల మందు తాగాడు. గమనించిన చుట్టుపక్కల వాళ్లు వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన తర్వాత మెరుగైన వైద్యం కోసం సిద్ధిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నర్సింహులు గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. భూమిని రైతు వేదిక భవనానికి ఇవ్వాలని రెవెన్యూ అధికారుల ఒత్తిడి వల్లే నర్సింహులు చనిపోయాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. నర్సింహులు ఆత్మహత్యపై గ్రామస్థులు ఆందోళనకు దిగారు. అతనికి నా÷-యాయం చేయాలన్నారు. దీనిపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందారు. తనతండ్రి మృతికి కారణమైన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ భూమిని రైతు వేదిక భవనానికి ఇవ్వాలని బలవంతం చేయడంతో ఆవేదనతో పురుగుల మందు తాగదని కుటుంభ సభ్యుల ఆరోపిస్తున్నారు. పురుగుల మందు తాగుతూ బాధితుడు సెల్ఫీ ఫోటో, వాయిస్ రికార్డు చేశాడు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సర్పంచ్ ఇంటి ముందు మృతుని కుటుంబీకులు బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో గ్రామానికి బారీగా పోలీసులు మోహరించారు.

దళిత రైతు మృతికి బాధ్యత వహించాలి: కాంగ్రెస్

బ్యాగరి నర్సింహులు మృతిపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎస్సీ కులానికి చెందిన నర్సింహులు మృతికి కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులపై దాడులు చేయిస్తూ వారి మరణానికి కారణమవుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. నర్సింలు మరణానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. నర్సింలు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. దళితులకు మూడు ఎకరాల ఇస్తామని మోసం చేసి ఇప్పుడు ఉన్న భూమి దౌర్జన్యంగా గుంజుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోనే ఇంత దారుణమా అని ఉత్తమ్ ప్రశ్నించారు. దళితులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయన్నారు. దళిత ముఖ్యమంత్రి చేస్తామని మోసం చేసి దళితులను బలి తీసుకుంటున్నారని విమర్శించారు. దళిత, బడుగు, బలహీన వర్గాలు ఏకం కావాలని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పాలన అంతం అయ్యే వరకు దళితులకు న్యాయం జరగదన్నారు. నర్సింలు మరణానికి కారణమైన అందరిపైన హత్య కేసు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు.

రైతు ఆత్మహత్యపై బిజెపి కమిటీ

సీఎం కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ లో ఎస్సీ వర్గానికి చెందిన బ్యాగరి నరసింహులు పురుగుల మందు తాగి మరణించడం పట్ల బీజేపీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో జరిగిన ఈ ఆత్మహత్య ప్రభుత్వ హత్యగా భావిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. వాస్తవాలు తెలుసుకునేందుకు మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి,మాజీ మంత్రులు మోత్కుపల్లి నరసింహులు, బాబుమోహన్, ఎన్. రామ చందర్ రావు, ఎమ్మెల్యే రాజా సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వేముల అశోక్‌లతో నిజ నిర్ధారణ కమిటీని వేశారు .బండి ఈ కమిటీ బ్యాగరి నరసింహులు కుటుంబ సభ్యులను పరామర్శిస్తుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని బండి సంజయ్ అన్నారు. పరోక్షంగా ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. దళితుల భూములను లాక్కోవడం అక్రమాలకు పాల్పడటం టిఆర్ఎస్ పార్టీ నేతలకు అలవాటేనన్నారు. ఇలాంటి ఘటనలపై వాస్తవాలు బయటకు రావాలన్నారు.

ఎపిలో పారిశ్రామక రంగానికి ఊతం

టెక్నాలజీ రంగంలో అగ్రస్థానంలో నిలబెడతాం
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అమెజాన్ ప్రతినిధులతో చర్చ
తాజా ప్రతిపాదనలపై మంత్రి మేకపాటి సమీక్ష

అమరావతి,జూలై30(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో శరవేగంగా పారిశ్రామిక రంగం ముందడుగు వేస్తుందని ఏపీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి తెలిపారు. టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలనలో ఐటీద్వారా సేవలను మరింత విస్తృతం చేస్తాం. చిన్న సంస్కరణలతోనే ఊహించని అభివృద్ధికి అవకాశం ఉంటుంది. టెక్నాలజీతో సంక్షేమం, పథకాలను ప్రజల ఇళ్లకు చేరుస్తామని వివరించారు. ఐఎన్‌బీ, అమెజాన్‌ల భాగస్వామ్యంతో ప్రజల ప్రాథమిక హక్కులను మరింతగా నెరవేరుస్తామని అన్నారు. టెక్నాలజీలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అమెజాన్ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. నైపుణ్యం, స్టార్ట్ అప్, మెషిన్ లెర్నింగ్, డేటా సెక్యూరిటీ, డేటా సైన్స్, ఇంటర్నెట్, వర్క్ ఫ్రమ్ హోమ్, సెన్సార్ ఆధారిత టెక్నాలజీలలో అమెజాన్‌భాగస్వామ్యం,అవకాశాలపై చర్చ జరిగింది. ఈ వర్చువల్ సమావేశంలో ఐటీ శాఖ కార్యదర్శి భానుప్రకాశ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సుందర్, ఏపీటీఎస్ ఎండీ నందకిశోర్, సలహాదారులు విద్యాసాగర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, అమెజాన్ ఇంటర్నెట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ, రాహుల్ శర్మ, స్టేట్స్ అండ్ లోకల్ గవర్నమెంట్ విభాగాధిపతి అజయ్ కౌల్, పబ్లిక్ పాలసీ హెడ్, లొబొ, సొల్యుషన్స్ ఆర్కిటెక్చర్ విభాగం, కాకరపర్తి దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో లక్ష్యాన్ని అందుకునే దిశగా ముందడుగు వేస్తున్నామన్నారు. మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మలచాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వప్నమని పేర్కొన్నారు. హస్తకళలు, బొమ్మల తయారీ, వివిధ ఉత్పత్తులను తయారు చేసే మహిళలను ప్రోత్సహిస్తామన్నారు. స్థానికంగా తయారయ్యే వస్తువులకు మార్కెటింగ్, శిక్షణ, ప్రోత్సాహం, అమ్మకం వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అలాగే పరిపాలన, వినూత్న ఆలోచనల అమలుకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలనలో ఐటీ ద్వారా సేవలను మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు. టెక్నాలజీతో సంక్షేమం, పథకాలను ప్రజల ఇళ్లకు చేరుస్తామన్నారు. వినూత్న ఆలోచనలు, కొత్త టెక్నాలజీ ద్వారా ప్రజలకు చేరువయ్యేందుకు పెద్దపీట వేస్తామన్నారు. చిన్న సంస్కరణలతోనే ఊహించని అభివృద్ధికి అవకాశం ఉందని ఐఎన్ బీ, అమెజాన్ ల భాగస్వామ్యంతో ప్రజల ప్రాథమిక హక్కులను మరింతగా నెరవేరుస్తామని మంత్రి గౌతమ్ రెడ్డి తెలిపారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ లక్ష్యాన్ని అందుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మలచాలన్నది సీఎం జగన్ స్వప్నం అని మంత్రి గౌతం రెడ్డి స్పష్టం చేశారు. హస్తకళలు,బొమ్మల తయారీ, వివిధ ఉత్పత్తులను తయారు చేసే మహిళలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. స్థానికంగా తయారయ్యే వస్తువులకు మార్కెటింగ్, శిక్షణ, ప్రోత్సాహం.. అమ్మకం వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు. .

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్‌లో ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు. చిత్రంలో అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తదితరులు ఉన్నారు.

వర్గల్‌లో ఆర్టీసీ బస్టాండ్‌కు మంత్రి ప్రారంభం

సిద్దిపేట,జూలై30(ఆర్ఎన్ఎ): ఆర్టీసీ ప్రయాణమే సురక్షితమని ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ధన, ప్రాణాలను కాపాడుకోవాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లాలోని వర్గల్ మండల కేంద్రం గ్రామ పంచాయతీ ఆవరణలో.. గడా నిధులు రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన టీఎస్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆర్టీసీ డ్రైవర్లు శిక్షణ పొంది సుశిక్షుతులుగా ఉంటారన్నారు. ప్రమాదాలు తక్కువగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజా రవాణా కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు

కెనాడాలో మృతి చెందిన తెలుగు విద్యార్థి తేజారెడ్డి

మృతదేహం కోసం ఎదురుచూపులు
త్వరగా రప్పించాలని కేంద్రానికి తల్లిదండ్రుల వినతి

కాకినాడ,జూలై30(ఆర్ఎన్): కెనడాలో మృతి చెందిన తెలుగు యువకుడు తేజారెడ్డి మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. 2018లో చదువు నిమిత్తం కెనడాకు వెళ్లిన తూర్పుగోదావరి జిల్లాకు చెందిన తేజారెడ్డి.. బుధవారం ప్రమాదవశాత్తు కెనడాలో మరణించారు. మృతదేహాన్ని స్వస్థలానికి తరలించడం కోసం రూ.5 లక్షలు చందాలు వేసుకుని మృతదేహాన్ని పంపించాలని స్నేహితులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం కెనడా హాస్పటల్ మార్చురీలో యువకుడి మృతదేహాన్ని భద్రపరిచారు. కెనడా ప్రభుత్వంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంప్రదించి తేజా రెడ్డి మృతదేహం కుటుంబ సభ్యులకు అప్పగించాలని స్నేహితులు కోరుతున్నారు.

అలిపిరి బస్టాండ్ వద్ద విషాదం

-కరోనా టెస్ట్ కోసం వచ్చిన యువకుడి మృతి

తిరుపతి,జూలై30(ఆర్ఎన్): అలిపిరి బస్టాండ్ దగ్గర విషాదం చోటు చేసుకుంది. కరోనా పరీక్షల కోసం వచ్చిన ఓ యువకుడు స్పృహ తప్పి కిందపడిపోయాడు. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కరోనా పరీక్షల కోసం వచ్చి కిందపడిపోవడంతో... అతడి దగ్గరకు వచ్చేందుకు ఎవరూ సాహసించలేదు. అలిపిరి సంజీవని కోవిడ్-19 టెస్టింగ్ కేంద్రం ఈ ఘటన జరిగింది. అయితే కిందపడిపోయిన ఈ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. చలనం లేని కుమారుడి వద్ద అతడి తండ్రి రోదనలు అక్కడున్న వాళ్లం దరినీ కలిచివేశాయి. తిరుపతి సమీపంలో ఓ గ్రామం నుంచి తండ్రీకొడుకులు కరోనా పరీక్షల కోసం వచ్చినట్టు తెలుస్తోంది.క్యూ లైన్‌లో నిలబడి మరికాసేపట్లో తన వంతు వస్తుందనేలోపే ఆ యువకుడు స్పృహ కోల్పోయి చనిపోయాడు. అయితే అతడు కరోనా కారణంగా చనిపోయాడా లేక ఇతర కారణాల వల్ల చనిపోయాడా అన్నది తేలాల్సి ఉంది. బాధితుడి మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించారు. అక్కడే మృతదేహానికి కరోనా పరీక్షలు నిర్వహించనున్నారు. ఒకవేళ బాధితుడికి కరోనా ఉన్నట్టు తేలితే... మున్సిపల్ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహిస్తారు.

మణుగూరు కాంగ్రెస్ కార్యాలయకబ్జా: వంశీచంద్

హైదరాబాద్,జూలై30(ఆర్ఎన్ఎ): మణుగూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసి టీఆర్ఎస్ కార్యాలయంగా మార్చడాన్నిఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి ఖండించారు. మణుగూరు వెళ్లేందుకు బయలుదేరిన సీఎల్పీ నేత భట్టిని అడ్డుకోవడం అప్రజాస్వామికం అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా లేక రాజరిక పాలన సాగుతోందా?, పినపాక ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ భిక్ష పెట్టింది. టికెట్ ఇచ్చి గెలిపిస్తే పార్టీని, ఓట్లేసిన ప్రజలను మోసం చేసి టీఆర్ఎస్‌లో చేరారు. రాజకీయ జన్మనిచ్చిన పార్టీకే వెన్నుపోటు పొడిచి ఏకంగా కాంగ్రెస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కబ్జా పెట్టారు. ఇలాంటి నేతలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

రాజస్థాన్ సిఎం గెహ్లోట్‌కు మరోమారు చుక్కెదురు

-మూడోసారి అసెంబ్లీ ప్రతిపాదనలకు గవర్నర్ తిరస్కరణ

జైపూర్,జూలై30(ఆర్ఎన్ఎ): రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోట్‌కు గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా మరోసారి షాక్ ఇచ్చారు. అసెంబ్లీని సమావేశపర్చాలంటూ ప్రభుత్వం మూడోసారి పంపిన ప్రతిపానను కూడా ఆయన తిరస్కరించారు. అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయడానికి సహేతుకమైన కారణం చెప్పేందుకు కేబినెట్ తిరస్కరించినందున.. ఈ ప్రతిపాదనను వెనక్కి పంపుతున్నట్టు గవర్నర్ పేర్కొన్నారు. ఈ మేరకు మరోసారి రాష్ట్ర ప్రభుత్వానికి తిరుగు టపా అందడంతో.. ముఖ్యమంత్రి హుటాహుటిన రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌తో సమావేశం అయ్యారు. అసెంబ్లీ సమావేశానికి ప్రభుత్వం సరైన కారణం చెప్పని పక్షంలో ఎప్పటి మాదిరిగా 21 రోజుల నోటీసు కోరవచ్చునని గవర్నర్ పేర్కొన్నారు. దీనిపై మళ్లీ తనకు తాజాగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కాగా రాజ్‌భవన్‌కి వెళ్లే ముందు సీఎం గెహ్లోట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ... ఇప్పటికే ప్రేమలేఖ అందింది. ఇప్పుడు నేను కేవలం ఆయనతో కలిసి టీ తాగేందుకు మాత్రమే వెళ్తున్నాను..అని పేర్కొన్నారు. కాగా ఈ నెల 31న అసెంబ్లీని సమావేశపర్చాలంటూ గవర్నర్‌కు మూడోసారి ప్రతిపాదన పంపిన రాష్ట్ర మంత్రిమండలి.. ఈసారి కూడా లేఖలో ఎక్కడా బలపరీక్ష గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం. సచిన్ పైలట్ సహా ఆయన వర్గానికి చెందిన 18 మంది కాంగ్రెస్ అసమ్మతి ఎమ్మెల్యేలు అశోక్ గెహ్లోట్ ప్రభుత్వానికి దూరం జరగడంతో రాజస్థాన్‌లో రాజకీయం సంక్షోభం తలెత్తిన సంగతి తెలిసిందే.

చంద్రబాబు పచ్చి రాజకీయ అవకాశవాది

-మండిపడ్డ ఒమర్ అబ్దుల్లా

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): చంద్రబాబు పూర్తి అవకాశవాద రాజకీయ నేత అని జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా నిప్పులు చెరిగారు. ఢిల్లీలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు పచ్చి రాజకీయ అవకాశవాది అని విమర్శించారు. చంద్రబాబు కోసం తన తండ్రి ఫరూఖ్ అబ్దుల్లా తన సొంత ఎన్నికలు వదులుక

.గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

పేదింటి ఆడబిడ్డకు అండగా కల్యాణలక్ష్మి

చెక్కులు పంపిణీ చేసిన మంత్రి హరీష్ రావు
అవసరమైతేనే బయటకు రావాలని హితవు
కరోనా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిక
వేలూరు ఘటనలో విపక్షాల తీరును తప్పుపట్టిన మంత్రి

సిద్దిపేట,జూలై30(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటున్నదని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. పేఏద పిల్లల పెళ్లిళ్లకు ఆర్థికంగా అండగా నిలుస్తోందిన చెప్పారు. గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రతి ఆడబిడ్డకు 18 ఏండ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మిపథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, షాదీ ముబారక్ కింద మైనార్టీల యువతుల వివాహాల కోసం లక్షా 116 రూపాయలు అందజేస్తుందన్నారు. దేశంలోనే ఏ ప్రభుత్వాలు కూడా ఇలాంటి కార్యక్రమాలను చేయలేదన్నారు. కేవలం కేసీఆర్ సర్కార్ మాత్రమే అమలు చేస్తుందన్నారు. కాగా, గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మూడు కోట్ల నాలుగు లక్షల రూపాయలు కేటాయిస్తామన్నారు. కరోనా నేపథ్యంలో అవసమైతేనే తప్ప ప్రజలు బయటకు రావాలని, లేకుంటే రావొద్దని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరు మాస్కులు, ధరించి శానిటైజర్లు వినియోగించాలన్నారు. కషాయం తాగి కరోనాను రూపుమాపండి అని పిలుపునిచ్చారు. కారోనా వచ్చినా బయపడకండి. దానికి తగిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఉదయం పూట వచ్చే సూర్యకిరణాలు మన మీద పడేటట్లు చూసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకొని రోగ నిరోధక శక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, భూం రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ మాదాసు అన్నపూర్ణ, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలవి శవరాజకీయాలు

ప్రతిపక్షాలు శవాలపై పేలాలు ఏరుకునే నీచ రాజకీయాలు చేయొద్దని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. అయ్యారు. జిల్లాలోని వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన దళిత రైతు నర్సింలు మృతి దురదృష్టకరమన్నారు. గజ్వేల్ మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..మృతుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి విపక్షాల రాజకీయ ప్రేరేపిత హత్యేనని విమర్శించారు. స్వలాభం కోసం అమాయకులను బలి పశువులు చేయొద్దని ప్రతిపక్షాలకు మంత్రి హితవు పలికారు. మృతుడి భూమిని టీఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా తీసుకుందనే ఆరోపణలల్లో ఏ మాత్రం నిజం లేదన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. మృతుడి భూమిని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే సబ్ స్టేషన్ కోసం స్వాధీనం చేసుకున్నారని గుర్తు చేశారు. మృతుడి కుటుంబానికీ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఎక్సే గ్రేషియాతో పాటు ఎకరం భూమి, తక్షణ సహాయంగా రూ.2 లక్షలు అందజేస్తున్నామని చెప్పారు. మృతుడి కుమార్తెను ప్రభుత్వ ఖర్చులతో చదివిస్తానీ,రైతు మృతికి గల కారణాలపై లోతైన విచారణ జరిపిస్తానని అన్నారు. దోషులను పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని మంత్రి పేర్కొన్నారు.

హోంగార్డ్ దేవయ్య కుటుంబానికి అండగా నిలిచిన తోటి సిబ్బంది

వేములవాడ, జులై 30 (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా లో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తు ఇటీవల గుండె పోటుతో మరణించిన దేవయ్య కుటుంబానికి తోటి హోంగార్డ్ లు 228 మంది తమ ఒక రోజు వేతనం స్వచ్ఛంద గా1,68,000/- రూపాయలుదేవయ్య కుటుంబా సభ్యులకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చేతులమీదుగా అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు... హోంగార్డ్ ఇంచార్జ్ కుమార స్వామి , హెడ్ కానిస్టేబుల్ రవీందర్,పి.ఎల్ .సి దేవరాజు, హోమ్ గార్డ్ లు రవీందర్,బలరాజ్,పౌర్ణమి దేవయ్య కుంటుంబ సభ్యులు పాల్గొన్నారు.

27వ, 5వ డివిజన్లలో ఇంటింటికి బ్లీచింగ్ కిట్లు పంపిణీ

కరీంనగర్ జులై 30 (నేటినిజం ప్రతినిధి):27వ, 5వ డివిజన్ల పరిధిలో ప్రతి ఇంటికి బ్లీచింగ్, శానిటేషన్ కిట్లను 27వ డివిజన్ లో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, 5వ డివిజన్లో కార్పొరేటర్ జహెరా బాను గురువారం పంపిణీ చేశారు.

బక్రీద్ పండుగను పురస్కరించుకుని కరోనా వైరస్ నేపథ్యంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా చేపట్టినట్లు అబ్బాస్ సమి తెలిపారు.

డివిజన్ పరిధిలో ప్రతి గల్లీలో, కాలనీలో అపరిశుభ్రంగా ఉండకుండా ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. 5, 27 డివిజన్ల లో ఎక్కడైనా బక్రీద్ సందర్భంగా అపరిశుభ్రంగా కనిపిస్తే తక్షణమే 9885292303 నెంబర్లకు ఫోన్ కాల్ చేయాలని, తాము వెంటనే మున్సిపల్ సిబ్బందిని పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ శ్రీనివాస్, డివిజన్ పెద్దలు పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ నియామకాలకు ఇంటర్వ్యూలు

సంగారెడ్డి ,జూలై 30 (నేటినిజం ప్రతినిధి) ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్ట్ పద్ధతిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి శుక్రవారం (31.07.2020) ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడోక ప్రకటనలో తెలిపారు.

అర్హులైన ఎం.బి .బి .ఎస్. గ్రాడ్యుయేట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 31న ఉదయం 11 నుండి 5 గంటల వరకు నిర్వహించు ఇంటర్వ్యూ లకు హాజరుకావాలని ఆయన కోరారు.

అభ్యర్థులు తమ విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లను మరియు టీఎస్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్, కుల, ఎస్ .ఎస్ .సి ,ఎమ్.బి.బి.ఎస్. ధ్రువీకరణ పత్రాలతో పాటు 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, ఒక సెట్టు జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని ఆయన పేప్రతి నెల వేతనంగా 40 ,270/- మరియు అర్హత గల ప్రోత్సాహకాలు లభిస్తాయని తెలిపారు. తదుపరి అవసరం మేరకు కాంట్రాక్టును పొడిగించే అవకాశం ఉందన్నారు. జులై 27న హైదరాబాద్ లో వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు హాజరు కారాదని తెలిపారు.

సాగులో సరికొత్త విప్లవానికి నాంది

అన్నదాతల సంక్షేమానకే రైతువేదికలు : ఎమ్మెల్యే

వరంగల్ రూరల్,జూలై30(ఆర్ఎన్): రైతువేదికల నిర్మాణంతో రాష్ట్రంలో సాగులో సరికొత్త విప్లవానికి నాంది పలికినట్లయిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. రైతులక అండగా వేదికలు ఉండబోతున్నాయని అన్నారు. జిల్లాలోని సంగెం మండలం గవిచర్ల, తీగరాజుపల్లి, గీసుగొండ మండలం శాయంపేట, విశ్వనాదపురం గ్రామాల్లో రైతు వేదికల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు వేదికల ద్వారా అన్నదాతలు వారి సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. అన్నదాతల అభ్యున్నతికే రాష్ట్ర ప్రభుత్వం రైతువేదికలను నిర్మిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రైతును రాజు చేయడం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. పండించిన పంటలు దేశంలో ఎక్కడైనా అమ్ముకోవడం కోసం వారిని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రైతుబంధు పథకంతో ఎకరాకు ఏడాదిలో రూ.10 వేలు ఇవ్వడంతోపాటు రైతుబీమాతో మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం అందిస్తున్నట్లు ముత్తిరెడ్డి వివరించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలను ప్లలెల్లో ఏర్పాటు చేశామన్నారు. రైతులు పండించిన పంటలు ప్రభుత్వమే కొనుగోలు చేసి వారంరోజుల్లో వారి ఖాతాల్లో డబ్బులు చేస్తున్నదని వివరించారు. హరితహారంలో మొక్కుల నాటారు. గతంలో నాటిన మొక్కలకు కొమ్మలు తొలగించాలని, వాటిని సంరక్షించుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానం 2020కు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

న్యూ ఢిల్లీ, జులై 30:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ జాతీయ విద్యా విధానం -2020ని ఈ రోజు ఆమోదించింది. పాఠశాల, ఉన్నత విద్యా రంగంలో పెద్ద ఎత్తున పరివర్తనతో కూడిన సంస్కరణలకు మార్గం సుగమం చేస్తూ ఈ నూతన విద్యా విధానాన్ని ఆమోదించారు. ఇది 21వ శతాబ్దపు తొలి విద్యా విధానం. 34 సంవత్సరాల క్రితం నాటి జాతీయ విద్యా విధానం 1986 స్థానంలో ఇది రూపుదిద్దుకుంది. అందుబాటులో విద్య, అందరికీ విద్య, నాణ్యమైన విద్య, అందుబాటులో విద్య, జవాబుదారిత్వం వంటి ప్రధాన అంశాలపై ఇది రూపుదిద్దుకుంది. ఇది 2030 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. పాఠశాల, కళాశాల విద్యను సమగ్రమైనదిగా తీర్చిదిద్దడం, 21 వ శతాబ్దపు అవసరాలకు అనువైనదిగా తీర్చిదిద్దడం, ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక సామర్థ్యాలను వెలికితీయడం ద్వారా ఇండియాను ఒక శక్తివంతమైన జ్ఞాన సమాజంగా, ప్రపంచ విజ్ఞాన మహాశక్తిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రీ స్కూల్లు నుంచి సెకండరీ స్థాయి వరకు అన్ని స్థాయిలలోనూ పాఠశాల విద్యను సార్వత్రికంగా అందుబాటులో ఉండేలా ఎన్.ఇ.పి 2020 కట్టుబడి ఉంది. వినూత్న విద్యా కేంద్రాలు, మౌలిక సదుపాయాల మద్దతుతో మధ్యలోనే బడి మానేసిన వారు తిరిగి ప్రధాన స్రవంతిలోకి రానున్నారు. ఎన్.ఇ.పి 2020 కింద బడి వెలుపల ఉన్న సుమారు 2 కోట్ల మందిని తిరిగి విద్యారంగ ప్రధాన స్రవంతిలోకి ఎన్.ఇ.పి 2020 తీసుకురానున్నది.

పూర్వ ప్రాథమిక విద్యపై దృష్టిపెడుతూ 10+2 విద్య స్థానంలో 5+3+3+4 సంవత్సరాల విద్యను తీసుకురానున్నారు. ఇవి 3-8, 8-11, 11-14, 14-18 సంవత్సరాల విద్యార్థులు దీని పరిధిలోకి వస్తారు. ఇక ముందు 3-6 సంవత్సరాల వయసుగల వారు పాఠశాల విద్యా ప్రణాళిక కిందికి వస్తారు. అంతర్జాతీయంగా ఇది కీలకమైన , పిల్లల మానసిక వికాసానికి అనువైన దశ అని గుర్తించడం జరిగింది. కొత్త విధానంలోమూడు సంవత్సరాలు అంగన్ వాడీ లేదా ప్రీ స్కూల్‌తో మొత్తం 12 సంవత్సరాల పాఠశాల విద్య ఉంటుంది.

పాఠశాల స్థాయి పాఠ్యాంశాలు, బోధనలో అభ్యసించేవారి సమగ్ర వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని వారని 21 వ శతాబ్దపు నైపుణ్యాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరుగుతుంది. కీలక ఆలోచన స్థాయిని పెంచేందుకు, కీలక అంశాలను నేర్చుకునేందుకు పాఠ్యాంశాలను తగ్గిస్తారు. ప్రయోగాత్మక అభ్యాసానికి వీలు కల్పించి దానిపై దృష్టిపెడతారు. సబ్జెక్టుల ఎంపికలో విద్యార్థులకు స్వేచ్ఛ ఉంటుంది. ఆర్ట్స్, సైన్సు మధ్య కఠిన విభజన ఏదీ ఉండదు.

తిరుమలలో వైభవంగా పవిత్రోత్సవాలు

దర్శనాల్లో ఎలాంటి ఆటంకాలు లేవన్న వైవి

తిరుమల,జూలై30(ఆర్ఎన్): తిరుమల తిరుపతి దేవస్థానంలో వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటి రోజు శాస్త్రోక్తగా పవిత్ర పతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారిని మండపంలోని యాగశాలలో ప్రతిష్టించి హోమాలు, వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఉయం 9గంటల నుంచి 11గంటల వరకు సంపంగి ప్రాకారంలో స్నపన తిరుమంజనం కనులపండువలా జరిపారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 4గంటల నుంచి స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే సాయంత్రం 6నుంచి 7గంటల వరకు ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారిని ఆలయంలోని రంగనాయక మండపంలో ప్రతిష్టించి, యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుపనున్నారు. ఇదిలావుంటే భక్తులకు స్వామి వారి దర్శనం యథావిధిగా ఉంటుందని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఆలయం ఎదుట ఆయన మీడియాతో మాట్లాడారు. స్వామి వారి అనుగ్రహంతో కరోనా మహమ్మారి పీడ తొలగి, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు.

చపాతీ పిండిలో విషం పెట్టి హత్యకు కుట్ర

జడ్జి సహా కుమారుడు మృతి
పిండి ఇచ్చిన మహిళ తదితరుల అరెస్ట్

భోపాల్,జూలై30(ఆర్ఎన్): కోపంతో రగిపోయిన ఓ మహిళ.. మొత్తం జడ్జి కుటుంబాన్ని అంతం చేయాలనుకుంది.. పథకం ప్రకారం చపాతీ పిండిలో విషం కలిపి ఆ ఇంటికి చేరేలా చేసింది.. దీంతో న్యాయమూర్తి, అతడి కుమారుడు మృతిచెందారు.. మొదట అనుమానాస్పద మృతిగా కేసు నమోగు చేసినా.. విషం కలిపిన చపాతీలు తినడం వల్లే ఇద్దరూ చనిపోయినట్టు తేల్చారు.. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లో తీవ్ర కలకలం రేపుతోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. చింద్వారా జిల్లాలో ఎన్జీవో నడుపుతున్న 45 ఏళ్ల సంధ్యా సింగ్ అనే మహిళతో.. ఛింద్వారా జిల్లా న్యాయమూర్తి మహేంద్ర త్రిపాఠీకి పరిచయం ఏర్పడింది.. అది కాస్త స్నేహంగా మారింది.. అయితే.. కరోనా లాక్‌డౌన్ కారణంగా గత 4 నెలల నుంచి త్రిపాఠీని కలవని సంధ్యా సింగ్.. కోపం పెంచుకుంది.. ఆయన కుటుంబంతో కలిసి బేతుల్‌లో ఉన్నాడని తెలిసి.. మొత్తం కుటుంబాన్ని అంతం చేయాలని కుట్ర చేసింది. తాను మీ కోసం పూజచేశానని, మంత్రించిన ఈ గోధుమ పిండితో చేసిన చపాతీలు తింటే అన్ని సమస్యలు తీరిపోతాయని నమ్మబలికి విషం కలిపిన చపాతీ పిండి వారి ఇంటికి చేరేలా చేసింది. జులై 20న న్యాయమూర్తి మహేంద్ర త్రిపాఠీ ఆ గోధుమ పిండిని తీసుకురాగా.. ఆయన భార్య అదే రోజు చపాతీలు చేసింది. ఈ చపాతీలు తిన్న మహేంద్ర త్రిపాఠీ, ఆయన ఇద్దరు కుమారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆ ముగ్గురినీ ఆస్పత్రి తరలించగా.. జడ్జ్, అభియన్ రాజ్ పరిస్థితి విషమంగా ఉండడంతో.. ఈ నెల 25వ తేదీన నాగ్‌పూర్‌కి తరలించారు.. అయితే, అభియన్ మార్గమధ్యలోనే మృతిచెందగా.. మహేంద్ర త్రిపాఠీ మాత్రం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మర్నాడు కన్నుమూశాడు.. ఇక, భార్య మాత్రం ఆ రోజు రైస్ తినడంతో ఆమెకు ప్రాణాపాయం తప్పిందని పోలీసులు తెలిపారు. త్రిపాఠీ చిన్న కుమారుడు ఆశిష్ చపాతీలు తిన్నా.. ప్రస్తుతం అతడి పరిస్థితి కొంత నిలకడగా ఉందని వెల్లడించారు. నాగ్‌పూర్ వెళ్లినప్పుడు తన తండ్రికి సంధ్యాసింగ్ ఈ గోధుమ పిండి ఇచ్చినట్టు ఆశిష్ తెలిపడంతో.. పోలీసులు రంగంలోకి దిగి.. కేసును ఛేధించారు.. ఈ ఘటనలో ఓ మహిళ, ఓ మాంత్రికుడు సహా ఆరుగుర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. న్యాయమూర్తి కుటుంబాన్ని అంతంచేయాలన్న తన ప్లాన్‌లో భాగంగానే సంధ్యా సింగ్ విషం కలిపిన గోధుమ పిండి ఇచ్చిందని ఛింధ్వారా ఎస్పీ సిమ్లా ప్రసాద్ తెలిపారు.

మోటార్ వాహనాల బ్లాక్‌ఫిల్మ్‌ల తొలగింపులపై స్పెషల్‌డ్రైవ్

కరీంనగర్, జులై 30(నేటినిజం ప్రతినిధి):వివిధ రకాల మోటార్‌వాహనదారులు వినియోగిస్తున్న నిషేదిత బ్లాక్‌ఫిల్మ్‌లను తొలగించేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు స్పెషల్‌డ్రైవ్‌లను కొనసాగిస్తున్నారు. పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు కమిషనరేట్‌వ్యాప్తంగా ఈ బ్లాక్‌ఫిల్మ్‌ల కొనసాగింపు అప్రతిహతంగా కొనసాగుతోంది.

అసాంఘీకశక్తుల కదలికలు, అక్రమకార్యకలాపాల నియంత్రణలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మోటార్‌వాహనాలకు బ్లాక్‌ఫిల్మ్‌ల వినియోగంపై నిషేదం విధించిన విషయం విదితమే. ప్రజల రక్షణ,భద్రతతోపాటు రోడ్డునియమనిబంధనలను పాటించని వాహనదారులపై పోలీసులు కొరఢా ఝుళిపిస్తున్నారు. గత 10రోజుల నుండి ఈ పక్రియ కమిషనరేట్‌వ్యాప్తంగా కొనసాగుతోంది. పోలీస్,ప్రెస్‌పేరిట నకిలీ స్టిక్కర్లు, పోలీస్ సైరన్‌ల వినియోగంతోపాటు శబ్దకాలుష్యానికి కారణమవుతున్న వాహనాలను నియంత్రించేందుకు పకడ్బందీచర్యలను తీసుకోవాలని పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ రకాల మోటర్‌వాహనాలకు బ్లాక్‌ఫిల్మ్‌లను వినియోగిస్తున్న వాహనాలను గుర్తిస్తూ వెంటనే వాటిని తొలగింపజేస్తున్నారు. ఎక్కువమంది ప్రయాణీకులను ఎక్కించుకుని వెళుతున్న వాహనాలు, అధికబరువుతో వెళుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వాహనాలను సీజ్‌చేస్తున్నారు.

గతంలో రోడ్డుప్రమాదాల నియంత్రణకోసం వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన పోలీసులు ప్రస్తుతం నెలకుని ఉన్న వైరస్ వ్యాప్తి ఉధృతిని దృష్టిలో ఉంచుకుని ఎక్కువమంది జమకూడిఉండకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలకు దూరంగా ఉన్నా వివిధ రకాల తనిఖీల సందర్భంగా వాహనాదారులకు అవగాహన కల్పించడంతోపాటు పైనపేర్కొన్న నియమనిబంధనలను ఉల్లఘించినవారికి ఈ-చలాన్లద్వారా జరిమానాలను విధిస్తున్నారు.

రోడ్డు నియమనిబంధనలు ఉల్లఘించే వాహనదారులపై చర్యలు తప్పవు

పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

రోడ్డునియమనిబంధనలను ఉల్లఘిస్తూ పలురకాల ప్రమాదాలకు కారకులయ్యే వాహనదారులపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. అతివేగం, అజాగ్రత్త,నిర్లక్ష్యంగా వాహనాలు నడుపడంతోపాటు రోడ్డునియమనిబంధనలు పాటించకోవడం వల్లనే ఎక్కువశాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా మెదలడంతోపాటు రోడ్డునియమనిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగస్వాములుకావాలని కోరారు. రోడ్డు ప్రమదాల నియంత్రణలో భాగంగా వివిధ రకాల స్పెషల్‌డ్రైవ్‌లను కమిషనరేట్‌వ్యాప్తంగా నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకుంటా: మంత్రి

నిర్మల్,జూలై30(ఆర్ఎన్): మెదక్ జిల్లా చేగుంట వద్ద ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో డ్రైవర్ విశ్వనాథం (41) మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, నిర్మల్ పట్టణానికి చెందిన డ్రైవర్ విశ్వనాథం మృతి విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ మంత్రి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను మంత్రి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడ్డ ప్రయాణికుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. డ్రైవర్ విశ్వనాథం కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పొత్తూరి అర్జున్ కుమార్

వేములవాడ, జులై 30 (నేటినిజం ప్రతినిధి):పొత్తూరి అర్జున్ కు అభినందన. ఉమ్మడి జిల్లా 2020 నుండి2021 వరకు టార్గెట్ బాల్ ఉమ్మడి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు ఇందులో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ మండలంలో నూకలమర్రి గ్రామానికి చెందిన పొత్తూరి అర్జున్ జిల్లా సముయుక్త కార్యదర్శి గా ఎన్నుకోవడం పట్ల రాజన్న జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేని బాలు ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆయనను అభినందించారు ఉమ్మడి జిల్లా కరీంనగర్ లో నూకలమర్రి గ్రామీణ ప్రాంతాల్లో నుండి బాడీ లోకి తీసుకోవడం పట్లచైతన్య యువజన సంఘం వారు హర్షం వ్యక్తం ం జరిగింది అర్జున్ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కేంద్రం లో ఒక ప్రైవేట్ పాఠశాల లో పీడీ గా పనిచేస్తున్నాడు ఈయనను ఎన్నుకున్నందుకు సర్పంచ్ తిరుపతి ఎంపీటీసీ శంకరవ్వ జీఎఇ డైరెక్టర్ అంజనికుమార్ ఉప సర్పంచ్ చంద్రయ్య మనోజ్ సుమంత్ గంగరాజు గ్రామస్తులు అభినందించారు

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.